TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 161 | ఎడిటర్ : ఎం. రమేష్ | ఆదివారం, మే 12, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-



## దేశంలో మహిళా ఓటర్లదే పెద్ద సంఖ్య

- ఓటింగ్‌లోనూ వారే ముందుంటున్నారు
- ప్రతి ఎన్నికల్లోనూ వారే కీలకం

2

## ఏదైనా గుర్తింపు కార్డు ఉంటే చాలు

- ఓటేయడానికి అర్హులని తేల్చిన ఇసి




అమరావతి, మే 11 (పీపుల్స్ మోటివేషన్):

ఓటరు గుర్తింపు కార్డు ద్వారా ఓటేయడనాకి అవకాశం ఉన్నా..అది లేకున్నా పలు గుర్తింపు కార్డులు చూపి ఓటేయవచ్చని అధికారులు తెలిపారు. ఒకవేళ ఓటరు గుర్తింపు కార్డు లేనివారు ప్రత్యామ్నాయంగా 11 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపి ఓటు వేయొచ్చు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఓటరు జాబితాలో పేరు ఉన్నవారు ఓటు వేసే అధికారం ఉన్నప్పటికీ, ఆ పేరు గల వ్యక్తిని తానేనని నిరూపించుకోవాల్సి ఉంటుంది. అందుకోసం ఎన్నికల సంఘం ఓటు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఓటరు గుర్తింపు కార్డును అందజేస్తుంది. ఆ గుర్తింపు కార్డుతో ఓటు వేయాలి. ఓటరు గుర్తింపు కార్డు లేనివారు ప్రత్యామ్నాయంగా 11 రకాల గుర్తింపు కార్డులు చూపి ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. 1. పాస్‌పోర్టు 2. డ్రైవింగ్ లైసెన్స్ 3. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్‌యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు ఉద్యోగులకు జారీ చేసిన ఫొటోతో కూడిన సర్వీసు గుర్తింపు కార్డులు, 4. బ్యాంకులు జారీ చేసిన పాస్ పుస్తకం, తపాలా కార్యాలయాలు జారీ చేసిన ఫొటో ఉన్న పాస్ పుస్తకాలు, 5. పాన్‌కార్డు, 6. ఎన్‌పీఆర్ కింద ఆర్‌జీఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు, 7. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు, 8. కార్మిక మంత్రిత్వశాఖ పథకం కింద జారీ చేసిన ఆరోగ్యబీమా స్మార్ట్ కార్డు, 9. ఫొటోతో కూడిన పింఛను పత్రం, 10. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, 11. ఆధార్‌కార్డు చూపించి ఓటు వేయవచ్చు.

## ప్రమాదంలో వ్యాన్ బోల్తా

- బయటపడ్డ 7కోట్ల నోట్ల కట్టలు
- గుర్తించి స్వాధీనం చేసుకున్న అధికారులు

2



## పదేళ్లలో స్వచ్ఛమైన పాలన ఇచ్చిన మోడీ

- ఒక్క అవినీతి మరకా లేని నిఖార్సయిన నేత
- బిజెపికి కాంగ్రెస్ నేత రాహుల్ పోటీయే కాదు
- వికారాబాద్ సభలో ప్రచారంలో పాల్గొన్న షా

2

# సొంతూరులో ఓటేద్దాం..చలో చలో

- విజయవాడ హైవేపై వాహనాల రద్దీ
- భారీగా ధరలు పెంచేసిన ప్రైవేట్ ట్రావెలర్స్
- విజయవాడ బస్సుల కోసం కిటకిటలాడి బస్టాండ్లు

## ఓటేసేందుకు బయలుదేరిన నగరవాసులు





హైదరాబాద్‌లో వివిధ ఉద్యోగాలు, ఉపాధి కోసం వచ్చి స్థిరపడ్డవారు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సొంతూళ్లకు బయలుదేరారు. శనివారం నుంచి మూడు రోజులు సెలవులు కావడంతో సొంతూళ్లకు వెళ్లారు. దీంతో విజయవాడ హైవే వాహనాలతో రద్దీగా మారింది. మే 13న పోలింగ్ కావడం, వరుసగా మూడు రోజులు సెలవులకారణంగా ప్రజలంతా సొంతూళ్ల బాట పట్టారు. వీకెండ్‌తో పాటు సోమవారం పోలింగ్ నేపథ్యంలో తెలుగు ప్రజలు పల్లెలకు వెళ్లేందుకు పెద్ద సంఖ్యలో బస్టాండ్లకు చేరుకుంటున్నారు.

2

- హైదరాబాద్/విజయవాడ, పీపుల్స్ మోటివేషన్

# తొలి సంతకం మెగా డీఎస్సీపైనే

- వికలాంగులకు ప్రతి నెలా రూ.6 వేల పెన్షన్
- సీమకు గోదావరి నీళ్లు తెచ్చి సస్యశ్యామలం చేస్తా
- నాణ్యత లేని మద్యంతో ప్రజల ప్రాణాలు తీసిన జగన్
- నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి
- నరరూర రాక్షసులను కాదు...నడిపించే నాయకున్ని ఎన్నుకోండి
- నంద్యాల ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు
- భూమి మనది రా.. ఈ జగన్ ఎవుడురా...అనే పాటను సభలో ప్రజలకు వినిపించిన చంద్రబాబు



నంద్యాల, మే 11 (పీపుల్స్ మోటివేషన్):

టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకం మెగా డీఎస్సీపైనే పెడతానని టీడీపీ అధినేత నార చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. వికలాంగుల పింఛను రూ.6 వేలకు పెంచుతానని స్పష్టం చేశారు. నంద్యాలలో శనివారం ప్రజాగళం సభలో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....“ఎండను సైతం లెక్కచేయకుండా ఆడబిడ్డలు, కార్యకర్తలు అందరూ సభకు వచ్చారు. నంద్యాలకు రాగానే నాకు సెప్టెంబర్ 9వ తారీఖు గుర్తొస్తుంది. ఇక్కడ లాస్ట్ మీటింగ్ పెట్టి తెల్లవారితే హైదరాబాద్ వెళ్లాలని ఆ రోజు రాత్రి ఇక్కడే బస చేశాను. రాత్రి ఎవరో వచ్చి నేను ఉన్న బస్సు తలుపు కొట్టారు. ఎవరో దొంగలు వచ్చారనుకున్నా కానీ, దొంగ పోలీసులు వచ్చారు. తెల్లవారు జామున కిందకి వచ్చి ఎందుకొచ్చారయ్యా అని అడిగితే మిమ్మల్ని అరెస్టు చేయడానికి వచ్చాం అని చెప్పారు.

(మిగతా 3వ పేజీలో..)

7

# అధికారంలోకి రాగానే ఎపికి ప్రత్యేకహోదా

- పోలవరం,కడప స్టీల్ ఫ్యాక్టరీ పూర్తి చేస్తాం
- ప్రత్యేకమోదా కోసం పనిచేయని జగన్, చంద్రబాబు
- బిజెపికి ఎ, బి టీమ్‌లుగా పనిచేస్తున్న టిడిపి, వైసిపి
- కడప నుంచి షర్మిలను పార్లమెంట్‌కు పంపాలి
- వైఎస్ పాదయాత్ర స్ఫూర్తితోనే జోడోయాత్ర చేపట్టా
- కడప ఎన్నికల ప్రచారంలో రాహుల గాంధీ వెల్లడి

కడప, మే 11 (పీపుల్స్ మోటివేషన్):

కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏపీకి తాము హామీ ఇచ్చిన విధంగా ప్రత్యేక హోదా ఇస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. విభజన హామీల అమలుకు కాంగ్రెస్ కట్టుబడ ఇపనిచేస్తుందని అన్నారు. కడప బహిరంగ సభలో మాట్లాడిన రాహుల్.. బీజేపీ బీ టీం చంద్రబాబు, పవన్, జగన్ బీజేపీ బీ టీం అని విమర్శించారు. జగన్ ఏనాడు కేంద్రాన్ని ఏ విషయంలోనూ ప్రశ్నించ లేదన్నారు. ఈ పదేళ్లలో



ఏపీకి ప్రత్యేక హోదా ఎందుకు రాలేదని ప్రశ్నించారు. పోలవరం ఎందుకు పూర్తి కాలేదన్నారు. కేంద్రంలోకి అధికారంలోకి రాగానే కడప స్టీల్ ఫ్యాక్టరీ, పోలవరం పూర్తి చేస్తామని చెప్పారు. ప్రతి ఏడాది మహిళలకు లక్ష రూపాయలు ఇస్తామన్నారు. రైతురుణమాఫీ,రైతులకు కనీస మద్దతు , 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు,ఉపాధి కూలీ రూ.400 కు పెంచుతామని హామీ ఇచ్చారు. అంగన్ వాడీల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పారు. సీబీఐ చార్జ్ షీట్ లో వైఎస్సార్ పేరును కాంగ్రెస్ చేర్చలేదన్నారు. హస్తం, వైఎస్సార్ ఒక్కటేనన్నారు. కాంగ్రెస్, వైఎస్సార్ ఆలోచనలకు వ్యతిరేకంగా పనిచేయబోదన్నారు. రాజశేఖర్ యాత్ర స్ఫూర్తితోనే తాను యాత్ర చేశానని చెప్పారు. తన తండ్రికి వైఎస్సార్ మంచి స్నేహితుడు. రాజశేఖర్ రెడ్డిని చూస్తూ పెరిగిన, పాదయాత్రతో పేదల కష్టాలను చూశా. పాదయాత్రలో పేదలకు దగ్గరయ్యా. రాజశేఖర్ రెడ్డి పాలన దేశానికే ఆదర్శం. ఉమ్మడి ఏపీలో వైఎస్సార్ సేవలు మరువలేమన్నారు. మోదీ రాజ్యాంగాన్నినాశనం చేయాలని చూస్తుండని రాహుల్ విమర్శించారు. పేదలకు హక్కులు లభించేది రాజ్యాంగం వల్లేనని చెప్పారు. భారత రాజ్యాంగాన్ని మోదీ కాదు ప్రపంచంలో ఎవరూ మార్చలేరన్నారు. షర్మిల పార్లమెంట్ లో ఉండాలి.. షర్మిల నా చెల్లెలు, లోక్ సభకు పంపించాలి. ఏపీ ప్రజల ఆలోచనను ఢిల్లీ పార్లమెంట్ లో వినిపిస్తుంది. షర్మిలను సీబీఐ, ఈడీ ఏం చెయ్యలేదని చెప్పారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏపీసీసీ అధ్యక్షురాలు, ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిల శనివారం కడపలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్ఆర్ పాదయాత్ర తన భారత్ జోడో యాత్రకు స్ఫూర్తి అని, పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను..నేరుగా తెలుసుకోవచ్చునని వైఎస్ఆర్ తనతో చెప్పేవారని అన్నారు. తన తండ్రి రాజీవ్‌గాంధీ, వైఎస్ఆర్ సోదరుల్లా ఉండేవారని వ్యాఖ్యానించారు. వైఎస్ఆర్ ఏపీకే కాదు.. దేశానికే దారి చూపించారని కొనియాడారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# సొంతూరులో ఓటేద్దాం..చలో చలో

- ఓటేసేందుకు బయలుదేరిన నగరవాసులు
- విజయవాడ హైవేపై వాహనాల రద్దీ
- భారీగా ధరలు పెంచేసిన ప్రైవేట్ ట్రావెలర్స్
- విజయవాడ బస్సుల కోసం కిటకిటలాడి బస్టాండ్లు

**హైదరాబాద్, మే 11 (పీపుల్స్ మోటివేషన్):**

హైదరాబాద్‌లో వివిధ ఉద్యోగాలు, ఉపాధి కోసం వచ్చి స్థిరపడ్డవారు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సొంతూళ్లకు బయలుదేరారు. శనివారం నుంచి మూడు రోజులు సెలవులు కావడంతో సొంతూళ్లకు వెళ్లారు. దీంతో విజయవాడ హైవే వాహనాలతో రద్దీగా మారింది. మే 13న పోలింగ్ కావడం, వరుసగా మూడు రోజులు సెలవులకారణంగా ప్రజలంతా సొంతూళ్ల బాట పట్టారు. వీకెండ్‌తో పాటు సోమవారం పోలింగ్ నేపథ్యంలో తెలుగు ప్రజలు పల్లెలకు వెళ్లేందుకు పెద్ద సంఖ్యలో బస్టాండ్లకు చేరుకుంటున్నారు. ఏపీలో ఓట్ల పండుగ మొదలు కానుంది. ఎన్నికల వేళ అక్కడ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు హైదరాబాద్‌లో స్థిరపడిన ఓటర్లు భారీగా తరలివెళ్తున్నారు. ఉద్యోగ, ఉపాధి కోసం ఇక్కడ ఉండి ఐదేళ్లకోసారి తమకు ఇష్టమైన నాయకున్ని ఎన్నుకునేందుకు ఉత్సాహంగా సొంతూళ్లకు కదులుతున్నారు. ఈ క్రమంలో చాలామంది ఓటర్లు ప్రత్యేక బస్సులు, రైళ్లలో ఊర్లకు చేరుకుంటుండగా.. ఇంకొందరు తమ సొంత వాహనాల్లోనే స్వస్థలాలకు బయలుదేరారు. దీంతో హైదరాబాద్ - విజయవాడ హైవేపై రద్దీ నెలకొంది. వారాంతం, వరుస సెలవులు, పోలింగ్ కు ఇంకా రెండు రోజులే టైం ఉండడంతో శనివారం వేకువజాము నుంచే జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జాం నెలకొంది. ఈ వాహనాలు విజయవాడ మీదుగా రాజమహేంద్రవరం, విశాఖ వైపు తరలివెళ్తున్నాయి. జాతీయ రహదారిపై రద్దీ నేపథ్యంలో నెమ్మదిగా కదులుతున్నాయి. మరోవైపు, హైదరాబాద్ శివారు హయత్ నగర్ నుంచి అబ్దుల్లాపూర్ మెంట్ వరకూ ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతోంది. అటు, చౌటుప్పల్, పంతంగి టోల్ ఎ÷-లాజాల వద్ద కూడా పెద్ద సంఖ్యలో వాహనాలు బారులు తీరాయి. ఇప్పటికే అనేక మంది వెళ్లిపోగా.. మరికొందరు ఉదయం నుంచి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఎంజీబీఎస్ వద్ద సొంతూళ్లకు ఓటు హక్కు వినియోగించు కోవడానికి వెళ్తున్న వారితో బస్టాండ్ కిక్కిరిసి పోయింది. అయితే ఆర్టీసీ సరిపడా బస్సులు ఏర్పాటు చేయకపోవడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట, మహబూబ్ నగర్, ఖమ్మం, కోదాడ మార్గాల్లో సరిపడా బస్సులు లేక ప్రయాణికుల ఇక్కట్లకు గురయ్యారు. నగరంలోని అన్ని బస్ స్టేషన్ల వద్ద ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంది. ఎంజీబీఎస్, జేబీఎస్, మియాపూర్, కేపీహెచ్‌బీ, కూకట్ పల్లి బస్టాండ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. వరసగా మూడు రోజుల సెలవులు, ఓటు వినియోగం నేపథ్యంలో నగర వాసులు సొంతుళ్ల బాటపట్టారు. స్పెషల్ బస్సులు టైంకి రాకపోవడంతో ప్రయాణికులు గంటలకొద్దీ పడిగాపులుకాస్తున్న పరిస్థితి కనిపించింది. మరోవైపు ప్రైవేట్ ట్రావెల్స్‌లో చార్జీల మోత మోగుతోంది. ప్రైవేట్ ట్రావెల్స్ రద్దీని తమకు అనుకూలంగా మార్చుకుంటూ.. క్యాష్ చేసుకుంటున్నారు. హైదరాబాద్ నుంచి ఏపీ, బెంగళూరు వెళ్లే వారికి అదనపు చార్జీలతో బాదుతున్నారు. దాదాపు 50శాతం టికెట్ రేట్లను ప్రైవేట్ ట్రావెల్స్ పెంచేశాయి. ఏసీ స్లీపర్ క్లాస్ బస్సులపై రూ.3 వేల వరకు చార్జీలను ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు పెంచేశారు. ఎన్నికల నేపథ్యంలో ఏపీలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆ రాష్ట్ర ఓటర్లు స్వస్థలాలకు తరలి వెళు న్నారు. ఉద్యోగ, ఉపాధి రీత్యా హైదరాబాద్‌లో స్థిరపడిన వారంతా అక్కడికి బయల్దేరడంతో రోడ్లన్నీ రద్దీగా మారాయి. సొంత వాహనాల్లో వెళ్లేవారితో హైదరాబాద్- విజయవాడ హైవేపై పలుచోట్ల ట్రాఫిక్‌జామ్ అవుతోంది. వారాంతం కావడం, పోలింగ్‌కు కేవలం రెండు రోజులే మిగిలి ఉండటంతో శనివారం వేకువజాము నుంచే హైవేపై భారీ రద్దీ నెలకొంది. ఆయా వాహనాలు విజయవాడ మీదుగా రాజమహేంద్రవరం, విశాఖపట్నం వైపు వెళ్తున్నాయి. పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్డుపైకి చేరుకోవడంతో పలుచోట్ల నెమ్మదిగా ముందుకు సాగుతున్నాయి. దీంతో హైదరాబాద్ శివారు హయత్‌నగర్ నుంచి అబ్దుల్లాపూర్‌మెట్ వరకు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది.

# దేశంలో మహిళా ఓటర్లదే పెద్ద సంఖ్య

- ఓటింగ్‌లోనూ వారే ముందుంటున్నారు
- ప్రతి ఎన్నికల్లోనూ వారే కీలకం

**న్యూఢిల్లీ, మే 11 (పీపుల్స్ మోటివేషన్):**

లోక్ సభ ఎన్నికల్లో మహిళ ఓటర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఓట్ల శాతంలోనూ వారే అత్యధికంగా ఉన్నారు. అలాగే ఓట్లు వేయడంలోనూ మహిళలే ముందుంటున్నారు. ఇటీవల జరిగిన మూడు దఫాల్లోనూ మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటేశారు. అలాగే పురుషుల కన్నా ఓటింగ్ శాతం అతివలదే నమోదవుతోంది. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో మహిళల ఓటింగ్ శాతం 0.16 ఎక్కువగా ఉంది. ఈ సారి అది మరింత పెరిగేందుకు అవకాశం ఉంది. అందుకోసం ప్రధాన రాజకీయ పార్టీలు మహిళల కోసం వరాలు కురిపిస్తున్నాయి. పొదుపు సంఘాలకు రుణం అందజేస్తూ ఆకర్షిస్తున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే కేంద్రంలో అధికారం చేపట్టే పార్టీకి మహిళ ఓటర్లు వెన్నెముకలా నిలుస్తున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించింది. ఆ ఎన్నికల్లో పురుషుల ఓటింగ్ శాతం 67,02 శాతం ఉంది. అదే మహిళల ఓటింగ్ 67.18 శాతంగా ఉంది. 0.16 శాతం అతివల ఓటింగ్ ఎక్కువగా ఉంది. నిజానికి ఓటింగ్ శాతం కాస్త ఎక్కువే.. అయినప్పటికీ దేశ రాజకీయ చరిత్రలో ఒక విప్లవాత్మక మార్పునకు నాంది పలికింది. ఆ ఒరవడిని కొనసాగిస్తే మహిళల ఓటింగ్ శాతం క్రమంగా పెరుగుతోంది. దాంతో ప్రభుత్వం ఏర్పడటంలో మహిళా శక్తి కీలకంగా మారనుంది. 2019లో కొత్త మహిళా ఓటర్ల సంఖ్య 7.5 శాతం పెరిగింది. 438 మిలియన్ ఓటర్ల నుంచి 471 మిలియన్ల వరకు చేరింది. పురుష (ఓ।ని) ఓటర్ల కన్నా ఐదు శాతం ఎక్కువగా నమోదైంది. ఇందులో 8.5 మిలియన్ల మంది కొత్తగా ఓటు హక్కు పొందారు. అలాగే ప్రతి వెయ్యి మంది పురుష ఓటర్లకు మహిళల సంఖ్య కూడా పెరిగింది. 926 మహిళల నుంచి 948 వరకు చేరింది. ఇలా దేశంలో మహిళల ఓటర్ల సంఖ్య పెరగడం నిశ్శబ్ద విప్లవంగా విశ్లేషకులు పరిగణి స్తున్నారు. 2014, 2019లో కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడేందుకు మహిళల ఓటర్లు ముఖ్య పాత్ర పోషించారు. ఈ విషయాన్ని యాక్సిస్ మై ఇండియా సర్వే సంస్థ తెలిపింది. 2019లో బీజేపీకి 46 శాతం మహిళలు ఓటు వేశారు. అదే పురుషుల ఓటు శాతం 44 శాతంగా ఉంది. అలా మోదీ ప్రభుత్వం మరోసారి ఏర్పడేందుకు మహిళలు వెన్నెముకగా నిలిచారని చెప్పొచ్చు.

# ప్రమాదంలో వ్యాన్ బోల్తా

- బయటపడ్డ 7కోట్ల నోట్ల కట్టలు
- గుర్తించి స్వాధీనం చేసుకున్న అధికారులు

**విజయవాడ, మే 11 (పీపుల్స్ మోటివేషన్):**

ప్రమాదంలో వ్యాను బోల్తాపడింది.. నోట్ల కట్టలూ బయటపడ్డాయి..! శనివారం హైదరాబాదు నుండి మండపేట కెమికల్ ఫ్యాక్టరీకు వెళుతున్న వ్యానును, నల్లజర్ల మండలం అనంతపల్లి ఎర్ర కాలువ వద్ద వెనుక నుండి లారీ ఢకొట్టడంతో వ్యాన్ తిరగబడింది. ఈ ప్రమాదంలో వ్యాన్‌లోని కెమికల్ బస్తాలన్నీ చెల్లా చెదురుగా పడిపోవడంతో కెమికల్ పొడి బస్తాల మధ్య ఏడు అట్ట పెట్టెలు బయటపడ్డాయి. ప్రమాద ఘటన జరిగిన కొద్ది నిమిషాల్లో స్థానిక సిఐ, దుర్గాప్రసాద్ ఘటనా స్థలానికి చేరుకుని బాక్సులను దగ్గరలో ఉన్న టోల్ ప్లాజా పరిపాలన భవనం వద్ద సీసీ కెమెరాల మధ్య అత్యంత కట్టుదిట్టమైన భద్రతలో తెరిచి చూశారు. వాటిలో రూ.500, రూ.200, రూ.100 నోట్ల కట్టలు కనిపించాయి. దీంతో స్థానిక ఎంపీడీవో నరేష్ కుమార్ ఐటి అధికారుల సమక్షంలో లెక్కింపు చేయగా, ఒక్కొక్క బాక్సులో కోటి రూపాయల చొప్పున ఏడు కోట్ల రూపాయల నగదు ఉన్నటుళట్లు డి.ఎస్.పి రామారావు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల వేళ భారీగా అక్రమ నగదు బయటపడుతోంది. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు కొందరు డబ్బును అక్రమంగా తరలిస్తున్నారు. తాజాగా, ఓ ప్రమాదంలో వాహనం బోల్తా పడగా.. తవుడు బస్తాల మధ్య అట్ట పె÷-టటెల్లో నగదును చూసిన స్థానికులు ఒక్కసారిగా షాకయ్యారు. ఈ ఘటన తూర్పుగోదావరి జిల్లాలో జరిగింది. నల్లజర్ల మండలం అనంతపల్లి వద్ద ఓ లారీ ఢీకొని టాటా ఏస్ వాహనం బోల్తా పడింది. ఆ వాహనంలో తవుడు బస్తాల మధ్యలో 7 బాక్సుల్లో నగదు బయటపడింది. దీన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న నగదు మొత్తం రూ.7 కోట్లు ఉన్నట్లు సమాచారం. ఈ వాహనం విజయవాడ నుంచి విశాఖ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. ప్రమాదంలో టాటా ఏస్ వాహనం డ్రైవర్ కు గాయాలు కాగా.. అతన్ని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ నగదుపై మరింత సమాచారం ఆరా తీస్తున్నారు.

# పోలీసులు వెంబడిస్తున్నారన్న భయం

- లేపాక్షిలో నోట్ల కట్టలు వదిలేసిన దుండగులు
- ఈ ఘటనపై అధికారకి సమచారం కోసం విచారణ

**హిందూపురం, మే 11 (పీపుల్స్ మోటివేషన్):**

శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షిలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు నడిరోడ్డుపైనే పడేశారు. తమను పోలీసులు వెంబడిస్తున్నారనే భయంతో రహదారిపైనే దాదాపు రూ.2 కోట్ల డబ్బును వదిలేసి వెళ్లినట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా పోలీస్ సైరన్ వినిపించడంతో ఇళ్ల ముందు డబ్బు సంచులు పడేసి వెళ్లిపోయినట్లు సమాచారం. ఈ నగదు హిందూపురానికి తరలిస్తున్నట్లు తెలుస్తోంది. కొంతసేపటి తర్వాత వచ్చి చూడగా దాదాపు రూ.40 లక్షలు మాయమైనట్లు గుర్తించారు. అయితే, అక్కడి వారిని విచారించి లాభం లేక మిగిలిన డబ్బులతో వారు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై అధికారిక సమాచారం లేదు. ఎన్నికల వేళ కొన్ని చోట్ల కొందరు కొత్త పద్ధతుల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారు. కేవలం నగదు పంపిణీయే కాకుండా.. ఎవరికీ అనుమానం రాకుండా వారికి టోకెన్లు ఇచ్చి తాయిలాలు అందిస్తున్నట్లు తెలుస్తోంది. ఒంగోలు నియోజకవర్గంలో ఓటర్లకు రూ.10, మహిళలకు రూ.50 నోట్లు టోకెన్లుగా ఇస్తున్నట్లు సమాచారం. షాపులకు వెళ్లి వీటిని చూపిస్తే రూ.10కు క్వార్టర్ మద్యం బాటిల్, రూ.50కు బియ్యం బస్తాలు అందిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ సమాచారం అందుకున్న ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు తనిఖీలు చేపట్టగా.. ఓ గోదాంలో 3 లారీల బియ్యం బస్తాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే, ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసిన పోలీసులు, ఎన్నికల అధికారులు సమన్వయంతో సోదాలు నిర్వహిస్తున్నారు. కొన్నిచోట్లు భారీగా అక్రమ నగదు స్వాధీనం చేసుకున్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎన్నికల అధికారులు హెచ్చరిస్తున్నారు. ఓటర్లు ప్రలోభాలకు గురి కాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించు కోవాలని సూచిస్తున్నారు.

# పదేళ్లలో స్వచ్ఛమైన పాలన ఇచ్చిన మోడీ

- ఒక్క అవినీతి మరకా లేని నిఖార్సయిన నేత
- బిజెపికి కాంగ్రెస్ నేత రాహుల్ పోటీయే కాదు
- వికారాబాద్ సభలో ప్రచారంలో పాల్గొన్న షా

**వికారాబాద్, మే 11 (పీపుల్స్ మోటివేషన్):**

ప్రధాని మోదీ అధికారం చేపట్టిన పదేళ్లలో ఆయనపై ఒక్క అవినీతి మరక, ఆరోపణలు లేవని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన వికారాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. కొంచం ఉష్ణోగ్రతలు ఎక్కువైనా విదేశాలకు వెళ్లే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తమకు పోటీనే కాదని షా అన్నారు. అమిత్ షా ఇప్పటికే మూడుసార్లు తెలంగాణకు వచ్చి బీజేపీ ప్రచారాన్ని ఉద్ధృతం చేశారు. ప్రధాని మోదీ సైతం ఇప్పటికే పలుమార్లు రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు చేసి బీజేపీకి ఊపు తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. బీజేపీ అగ్రనేతలు తరలివస్తుండటంతో ఆ పార్టీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో శనివారం వికారాబాద్‌లో పర్యటించారు. సర్జికల్ స్ట్రైక్స్ గురించి సీఎం రేవంత్‌రెడ్డి తమాషాగా మాట్లాడుతున్నారని అమిత్ షా విమర్శించారు. సర్జికల్ స్ట్రైక్స్ చేసే ధైర్యం కాంగ్రెస్‌కు లేదన్నారు. సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా పాక్‌లో ఉగ్రవాదులను ఏరిపారేసినట్లు తెలిపారు. భాజపా ఉన్నంతవరకు పీవోకే పాక్ వశం కాదని చెప్పారు. కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనన్నారు. ఉగ్రవాదులను కాంగ్రెస్ పార్టీ కాపాడుతూ వచ్చిందని అమిత్‌షా ఆరోపించారు. దేశంలో ఉగ్రవాదాన్ని పారద్రోలడానికి మోదీ కృషి చేశారు. రెండోసారి అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో రామ మందిరం నిర్మించారు. అయోధ్యలో రామ మందిరం అంశాన్ని 70 ఏళ్లుగా కాంగ్రెస్ నాన్చుతూ వచ్చింది. ఆలయ ప్రాణ ప్రతిష్ఠలో కూడా ఆ పార్టీ నేతలు పాల్గొనలేదు. తెలంగాణ అభివృద్ధికి హస్తం పార్టీ ఏనాడూ కృషి చేయలేదు. ఆ పార్టీతో పాటు మజ్లిస్‌ను రాష్ట్రం నుంచి తరిమికొట్టే శక్తి కేవలం భాజపాకే ఉందని అమిత్‌షా అన్నారు. ముస్లిం రిజర్వేషన్లపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో 10 ఎంపీ సీట్లలో బీజేపీని గెలిపిస్తే.. ముస్లిం రిజర్వేషన్ ఎత్తేస్తామని ఆయన స్పష్టం చేశారు. తొలగించిన ముస్లీం రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీ ఓబీసీలకు ఇస్తామన్నారు. దళితుడిని రాష్ట్రపతి చేసిన ఘతన ప్రధాని నరేంద్ర మోదీకే దక్కుతుందన్నారు. ఎస్సీల పక్షాన మోదీ ఉన్నారని ప్రజలు నమ్ముతున్నారని అన్నారు. ఈ ఎన్నికల్లో చేవెళ్ల నుంచి పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలన్నారు

# ప్రీ లాంచ్ ఆఫర్ పేరుతో రూ. 15 కోట్లకు టోకరా

రేణిగుంటకు చెందిన వ్యక్తి అరెస్ట్

**హైదరాబాద్, మే 11 (పీపుల్స్ మోటివేషన్):**

ప్రీ లాంచ్ ఆఫర్ పేరుతో రూ. 15 కోట్ల మేర కాజేసిన మోసగాడిని సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం అధికారులు అరెస్ట్ చేశారు. ఏపీలోని చిత్తూరు రేణిగుంటకు చెందిన ఒబిలి పాపన్నగారి రామచంద్రారెడ్డి మాదాపూర్‌లో ఉంటున్నాడు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం వెంకటాపురం గ్రామ పరిధిలో 200 ఎకరాల్లో ఓ వెంచర్‌ను ఏర్పాటు చేశామని ప్రచారం చేసుకున్నాడు. అనుమతి లేకుండా లేఔట్‌లు వేసి, ప్రీ లాంచ్ పేరుతో విక్రయాలు ప్రారంభించాడు. ఈ వెంచర్‌కు సమీపంలోనే ఐటీ కారిడార్, రీజనల్ రింగ్ రోడ్ వస్తున్నాయని, ఫలితంగా భూమిరేట్లు పెరుగుతాయని ప్రచారం చేసుకున్నాడు. అంతేకాకుండా తమ సంస్థలో పెట్టుబడి పెట్టిన వారికి నెలనెలా వడ్డీ చెల్లిస్తామని కొంతమంది నుంచి డబ్బులు వసూలు చేశాడు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు తిరిగి అమ్మాలనుకుంటే చదరపు గజానికి రూ.10 వేల చొప్పున చెల్లిస్తానని కూడా నమ్మబలికాడు. ఇతను మరో ప్రాపర్టీస్ ఎండీ వీబీ గుప్తా, ఇతర మార్కెటింగ్ ఏజెంట్లతో కలిసి దాదాపు 50మందిని మోసం చేసి రూ.15 కోట్లు వసూలు చేశాడు. గడిచిన మూడేళ్లుగా వెంచర్‌లో అమ్మకాలు చేసినప్పటికీ ఎవరికీ డబ్బు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు నిందితుడు ఒబిలి పాపన్నగారి రామచంద్రారెడ్డిని అరెస్ట్ చేశారు.

# కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌దే విజయం

- ప్రచారంలో పాల్గొనన ఎమ్మెల్యే మర్రి

**హైదరాబాద్, మే 11 (పీపుల్స్ మోటివేషన్):**

కాంగ్రెస్ పార్టీ ఎన్ని డబ్బులు పంచినా, ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా కంటోన్మెంట్ ఉప ఎన్నికలో విజయం బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితదేనని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. కంటోన్మెంట్ ఎన్నికలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత గెలుపుకోసం శనివారం మర్రి రాజశేఖర్‌రెడ్డి కంటోన్మెంట్‌లో నివేదితతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం బోయినపల్లి సౌజన్యకాలనీలోని బీఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో ఉప ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితతో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు అనితాప్రభాకర్, నళిని కిరణ్, పాండుయాదవ్, భాగ్యశ్రీ శ్యామ్‌కుమార్, లోకనాథం, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప హరికృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆకుల హరి, నర్సింహ ముదిరాజ్, వార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, మహిళానేతలు, పాల్గొన్నారు.

# మైనర్ బాలిక పెళ్లిని అడ్డుకున్న అధికారులు

- ఆగ్రహంతో బాలిక తల నరికి చంపిన వరుడు

**బెంగళూరు, మే 11 (పీపుల్స్ మోటివేషన్):**

నిశ్చితార్థం చేసుకుంటున్న అమ్మాయి మైనర్ బాలిక కావడంతో ప్రభుత్వ అధికారులు నిశ్చితార్థాన్ని అడ్డుకున్నారు. దీనిని జీర్ణించుకోలేకపోయిన వరుడు ఆమెను నరికి చంపాడు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొడుగు జిల్లాలోని సూర్లబ్బి గ్రామానికి చెందిన మీనా (16)తో స్థానికుడైన ప్రకాశ్ (32)కు వివాహం చేయాలని ఇరు కుటుంబాల సభ్యులు నిర్ణయించారు. గురువారం నిశ్చితార్థం జరగాల్సి ఉండగా, బాలికకు ఈ పెళ్లి ఇష్టం లేదు. తనకు పరిచయం ఉన్నవారి ద్వారా మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారులకు సమాచారం అందించింది. వెంటనే బాలిక ఇంటికి చేరుకున్న అధికారులు నిశ్చితార్థాన్ని అడ్డుకున్నారు. బాల్య వివాహం నేరమని ఆమె తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. దీంతో ప్రకాశ్ ఆగ్రహంతో ఊగిపోతూ ఆమె ఇంటికి వెళ్లి మీనా తల్లిదండ్రులపై దాడి చేశాడు. ఆపై మీనాను అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లి తల నరికి హత్య చేశాడు. మొండాన్ని అక్కడే వదిలేసి పరారయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. బాలికను హత్యచేసిన ప్రాంతానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఓ చెట్టుకు ఉరేసుకుని ప్రకాశ్ కనిపించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆదివారం । మే । 12 । 2024



# తొలి సంతకం మెగా డీఎస్సీపైనే















**(మొదటి పేజీ తరువాయి..)**

నేను మాజీ ముఖ్యమంత్రిని ఎక్కడికి పారిపోను నన్ను అరెస్టు చేయాలంటే కారణం ఉండాలిగా. నోటీసు ఇవ్వాలి కదా ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వాలని అడిగాను దానికి వాళ్ల సమాధానం కారులో ఇస్తాం, సాయంత్రం ఇస్తామని చెప్పి నన్ను బలవంతంగా అరెస్టు చేసి అమరావతికి తీసుకెళ్లారు. ఆరోపణలు చెప్పకుండా అరెస్టు చేసే అధికారం పోలీసులకు ఉందా? ఇలా చేయడం అన్యాయమా కాదా? తప్పా కాదా? 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేశాను. 15 సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడిగా పనిచేశాను. 30 ఏళ్లుగా పార్టీ నడిపాను. దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాను. అలాంటి నన్నే మామూలుగా అరెస్టు చేశారంటే మీరు ఒక లెక్కా ఈ సైకో జగన్ కి. గత ఐదేళ్లు ఈ పరిపాలనలో ఇలాగే కొనసాగుతుంది. ఈ రోజు సాయంత్రం ఐదు గంటలకు ఎన్నికల సభలు పూర్తవుతాయి. రేపు ఆగితే ఎల్లుండు సైకో జగన్ ని ఇంటికి పంపే రోజు. సైకోని వదిలించుకోడానికి మీరందరూ సిద్ధమా.

**నన్ను చంపుతామని బెదిరించారు..**

నా మీద ఎన్ని కేసులు పెట్టి అరెస్టు చేసినా నేను భయపడతానా? జైల్లో నన్ను చంపుతామని బెదిరించారు అయినా నేను భయపడలేదు. నన్ను చంపితే వైసీపీ వాళ్లు ఎవరి మెడకు వారు ఉరేసుకోవాల్సి వస్తుంది. నేనెప్పుడూ ప్రాణానికి భయపడలేదు. మీ ప్రాణాలు, మీ ఆస్తులు కాపాడడానికి లా అండ్ ఆర్డర్ ని సక్రమంగా నడిపించాను. తిరుపతి దగ్గర 24 క్లేమోవర్ మైన్స్ నామీద బ్లాస్ట్ చేస్తే ఆ రోజు నన్ను ఆ వెంకటేశ్వర స్వామి కాపాడారు. అంత పెద్ద ప్రమాదం నుంచే గెలిచి వచ్చిన నేను ఈ సైకో కి భయపడతానా.

**నా శ్వాస ఉన్నంత వరకూ మీకోసమే..**

నా శ్వాస ఉన్నంత వరకు తెలుగు జాతికోసం, మీ బిడ్డల భవిష్యత్తుకోసం, పేదవాళ్ల కోసమే పనిచేస్తా. ఈ రోజు రాష్ట్రంలో ప్రజలకు అభివృద్ధి చేసి సంక్షేమాన్ని అందించాలి. హైదరాబాద్ అంత అభివృద్ధి జరగడానికి కారణం ఎవరు? ఇప్పుడు అక్కడ ఐటీ ఉద్యోగులు ప్రపంచమంతా వెళ్లి డబ్బులు సంపాదిస్తున్నారు. రాష్ట్రంలో అద్దంలాంటి నేషనల్ రోడ్లు వచ్చాయంటే దానికి కారణం నేనే. మీరు వాడుతున్న సెల్ ఫోన్లు తీసుకొచ్చాను. సైకో జగన్ తనకి ఫోను లేదు, అడ్రస్ లేదని అబద్దాలు చెప్తున్నాడు. అలాంటి వాడు మిమ్మల్ని ఆదరిస్తాడా. 2014 లో ఎన్నో ఇబ్బందులు వచ్చాయి. హైదరాబాద్ ని అభివృద్ధి చేశా కానీ, ఆరోజు రెండు రాష్ట్రాలుగా విడిపోవడం వల్ల చాలా బాధపడ్డాను మీరు కూడా భయపడ్డారు. నేను ఈ రాష్ట్రాన్ని బాగు చేస్తాననే నమ్మకం మాత్రం నాకు ఉంది.

**రాజధాని లేని రాష్ట్రం..**

రాజధానిగా అమరావతిని ప్లాన్ చేశాను. హైదరాబాద్ కంటే గొప్పగా చేయాలని నిర్ణయించుకుని అమరావతిని రాజధానిగా చేయలనుకున్నాను. ఇప్పుడు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. రాజధాని ఏదంటే మూడుముక్కల తిక్కలోడు మూడు రాజధానులంటూ నాటాకాలాడు తున్నాడు. జగన్ విశాఖపట్నంలో ప్రమాణ స్వీకారం చేస్తాడంట ఇడుపులపాయలో తన తండ్రి సమాధి పక్కన చేయమనండి. మనకు రాజధాని లేకుండా నాశనం చేశాడు. గొప్ప రాజధానిని నిర్మించి పోలవరాన్ని 72 శాతం పూర్తి చేసి పోలవరం నీళ్లు, గోదావరి నీళ్లు రాయలసీమ కు తెచ్చి బనకచర్లకు అందించాలనుకున్నా కానీ, జగన్ పోలవరాన్ని గోదావరిలో ముంచేశాడు.

**అభివృద్ధికి పునాదులు వేసిన పార్టీ టీడీపీ..**

రాష్ట్రంలో అభివృద్ధిని పుంతలు తొక్కించాను. నంద్యాలకు బై ఎలక్షన్ కి వచ్చి రోడ్లు వెడల్పు చేస్తానని చెప్పాను చేసి చూపించాను. 14,500 టిడ్కో ఇళ్లు కట్టించాను. ఐదేళ్లయినా నేను కట్టిన ఇళ్లకు సైకో రంగులు వేసుకున్నాడు కానీ మీకివ్వలేదు. కరెంటు స్తంభాలు, శ్మశానాలను కూడా వదిలిపెట్టకుండా ఈ రంగులు పిచ్చోడు వైసీపీ రంగులు వేసుకుని నేను మొత్తం మార్చేశానని చెప్తున్నాడు. నంద్యాల అభివృద్ధి కావాలంటే అది టీడీపీతోనే జరుగుతుంది. రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాను. ప్రత్యక్షంగా, పరోక్షంగా 10 లక్షల ఉద్యోగాలు కల్పించాను. రెండంకెల అభివృద్ధి చేశా. ఆదాయాన్ని పెంచి 100 సంక్షేమ కార్యక్రమాలు మీకిచ్చాను. దేశంలోని మూడు రాష్ట్రల్లో ఆంధ్రప్రదేశ్ ని నిలిపే బాధ్యత నాది. 78 ఏళ్లుగా నాకు రాజకీయంలో అనుభవం ఉంది. ఇప్పటికి 9 వ సారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నా. నా జీవితంలో ఇలాంటి చేతగానీ దద్దమ్మను ముఖ్యమంత్రిగా ఎప్పుడూ చూడలేదు. కోవిడ్ వచ్చినప్పుడు కూడా వర్చువల్ సమావేశాలు పెట్టి మీకోసం పనిచేశా.

**వైసీపీ ప్రభుత్వంలో బాదుడే.. బాదుడు..**

ఎన్నికల ముందు పాదయాత్రకు వచ్చాడు. బుగ్గలు నిమిరాడు తలపై ముద్దులు పెట్టాడు. అధికారంలోకి వచ్చిన తర్వాత పిడి గుద్దులు గుద్దాడు. అందుకే నేను 'ఇదేం ఖర్మ' అని ప్రోగ్రాంతో రాష్ట్రమంతా తిరిగి సమీక్ష చేసి మీకు అండగా నిలబడ్డాను. శుక్రవారం వస్తే చాలు పోలీసులు గోడలు దూకుతారు. మరోవైపు వైసీపీ నాయకులు ప్రొక్లేన్లు తీసుకొస్తారు. ఎవరైనా ఎదురు మాట్లడితే వాళ్ల ఇళ్లు కూల్చివేస్తారు. వీళ్లకి కూల్చడం తెలుసు గానీ, కట్టడం తెలియదు. విధ్వంసం మొదలయ్యింది మా ఇంటి పక్కన ఉన్న ప్రజా వేదిక కూల్చివేతతోనే అప్పటినుండి ఈ సైకో జగన్ రెడ్డి దేనిని వదిలి పెట్టకుండా కూల్చివేస్తూ వస్తున్నాడు.

**సాగునీటి రంగాలన్నీ సర్వనాశనం..**

జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి రంగాల్ని సర్వనాశనం చేశాడు. సాగునీటి ప్రాజెక్టుల గురించి ప్రజంటేషన్ నిర్వహించి నందికొట్కూరు, శ్రీశైలం దగ్గర ప్రారంభించి పది రోజుల్లో రాష్ట్రమంతా తిరిగాను. అంగళ్లులో నామీద దాడి చేసి తిరిగి నా మీదే కేసు పెట్టారు. ఎన్ని కేసులు పెట్టినా దూసుకెళ్తా ఏం చేస్తారో చేసుకోండి అని ముందుకు వెళ్లాను. రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. 2019 లో 52 సీట్లకు 42 గెలిపించారు. కులంపేరు, మతం పేరు, చెప్పి ఓట్లు వేయించుకుని మిమ్మల్ని గోదావరిలో ముంచేశాడు. నేను కూడా రాయలసీమ బిడ్డనే ఈ గడ్డపైనే పుట్టాను. మీ అందరి అభిమానంతో రాజకీయల్లో దూసుకెళ్తూ అందరి దగ్గర గౌరవాన్ని సంపాదించా.

**ప్రజలందరికీ కొన్ని ప్రశ్నలు..**

మీకు విధ్వంస పాలన కావాలా? అభివృద్ధి పాలన కావాలా? సంక్షేమ పాలన కావాలా? సంక్షోభ పాలన కావాలా? మీ బిడ్డలకు ఉద్యోగాలు కావాలా? గంజాయి, డ్రగ్స్, కావాలా? నడిపించే నాయకుడు కావాలా? నరరూప రాక్షసులు కావాలా? విలువ ఇచ్చే ముఖ్యమంత్రి కావాలా? సైకో ముఖ్యమంత్రి కావాలా? ఆస్తులకు రక్షణ కావాలా? ల్యాండ్ గ్రాబింగ్ కావాలా? నడుములు విరిచే దారుణమైన రోడ్లు కావాలా? రహదారి భద్రత కావాలా? రూ.10 ఇచ్చి రూ.100 కొట్టేసే దొంగ కావాలా? మీ ఖర్చులు తగ్గించి ఆదాయాన్ని పెంచే నాయకుడు కావాలా?

**నాణ్యత లేని మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నాడు..**

గతంలో రూ. 40 ఉండే క్వార్టర్ బాటిల్ ఈ రోజు రూ.200 అయింది. అది కూడా జే ట్యాక్స్ తో 'జే బ్రాండ్' మద్యం. చిన్న చిన్న కొట్లులో కూడా ఆన్ లైన్ పేమెంట్ విధానం ఉంది మరి మందు షాపుల్లో ఎందుకు లేదు. మద్యపాన నిషేదమని మాట తప్పాడు. జగన్ మోసకారి, ప్రజల్ని పీక్కు తినే పీనుగు. మద్యం షాపుల్లో ఆన్ లైన్ పేమెంట్ ఎందుకు లేదో చెప్పే దమ్ము జగన్ రెడ్డికి ఉందా. నేను అధికారంలోకి వచ్చిన తర్వాత జే బ్రాండ్ రద్దు చేసి మీ ఆరోగ్యాన్ని కాపాడతా. ధరలు కూడా నియంత్రిస్తా. కరెంటు బిల్లు నియంత్రణ కావాలా? షాకు కొట్టే కరెంటు బిల్లులు కావాలా ? గతంలో రూ.200 తో నాణ్యమైన కరెంటు ఉంటే ఇప్పుడు రూ.1000 కు పెంచారు. ఉచిత ఇసుక కావలా ? ఇసుక మాఫియా కావాలా? మళ్లీ ఈసారి ఎన్నికల్లో ఎక్కడైనా ఫ్యాను తిరిగితే ఆ ప్రాంతానికి మళ్లీ కష్టాలే.

**గతంలో బాబాయి శవంతో శవరాజకీయం..**

జగన్ రెడ్డి మీ బాబాయిని చంపిందెవరు నిజం చెప్పాలి. నీ చెల్లెల్లు అడిగారు, నేను అడిగాను, ప్రజలు అడుగుతున్నారు సమాధానం చెప్పగలవా. కోడి కత్తి డ్రామా, గులకరాయి డ్రామాలు ప్రజలకొద్దు మీకు సంక్షేమం కావాలి. బాబాయిని గొడ్డలితో చంపి, చెల్లెల్ని కారెక్టర్ గురించి మాట్లాడే వాడిని మీరు నమ్ముతారా? ఆఖరికి తన కన్న తల్లి శీలాన్ని కూడా తప్పుపట్టిన దుర్మార్గుడు జగన్. తల్లిని రాజకీయాలకు ఉపయోగించుకుని అవసరం తీరాక గెంటేశాడు. మీకోసం నేనొక మేనిఫెస్టో ఇచ్చా, జగన్ ఒక మేనిఫెస్టో ఇచ్చాడు. చిలకలూరి పేట సభలో జగన్ మాట్లాడారు ఈ ఎన్నికల్లో జగన్ కి ఓటేస్తే పథకాలు కొనసాగింపు లేదంటే పథకాలు ముగింపేనని చెప్పాడు. నేను పేదవారి వైపు ఉంటాను. సంక్షేమాన్ని అభివృద్ధి చేస్తాను. జగన్ నొక్కిన బటన్ల వల్ల ఎవరికీ అభివృద్ధి జరగలేదు. జనవరిలో బటన్ నొక్కితే మే వరకు కూడా మీ అకౌంట్లకు డబ్బులు రాలేదు. ఆ డబ్బులు పడడానికి ఇంకా ఎన్ని గంటల సమయం పడుతుందో. దొంగ మాటలు చెప్పి రాజకీయ లబ్ది కోసం ఎన్నికల ముందు డబ్బులు ఇస్తానని మాయమాటలు చెప్తున్నాడు. 99 శాతం హామీలన్ని పూర్తి చేశాడంటా. అక్కలకు, చెల్లెల్లకు ఇళ్లు కట్టించాడట. టీడీపీ వచ్చిన తర్వాత సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచి పేదవాళ్లకి పంచుతానని హామీ ఇస్తున్నా.

**గొప్ప నాయకుడు పవన్..**

నా మిత్రుడు పవన్ కళ్యాణ్ సినీ రంగాల్లోనే కాదు రాజకీయాల్లో కూడా నిజమైన హీరో. ప్రజల కోసం పనిచేసే వ్యక్తి. జనసేన జెండాలు పట్టుకుని అల్లు అర్జున్ వస్తే తప్పుడు రాజకీయాలు, చౌక రాజకీయాలు చేశారు. వైసీపీ వాళ్లంతా పనికిమాలిన రాజకీయాలు, చెత్త రాజకీయాలు చేస్తున్నారు. పెద్ద సైకో తాడేపల్లి ప్యాలెస్ లో ఉంటే చిన్న సైకో నంద్యాలలో ఉన్నాడు. అతనే సండే ఎమ్మెల్యే సండే మాత్రమే వస్తాడు. అతనిని శాశ్వతంగా ఇంటికి పంపిద్దాం.

**సూపర్ -6 తో అభివృద్ధి..**

ఈరోజు మీకోసం సూపర్-6 పథకాలు తీసుకొచ్చాం. మహాశక్తి పథకం కింద ప్రతి ఒక్క ఆడబిడ్డకు రూ. 1500లు, సంవత్సరానికి రూ.18 వేలు, 5 సంవత్సరాలకు రూ. 90 వేలు ఇస్తా. ఇంట్లో ముగ్గురుంటే రూ.18 వేలు చొప్పున సంవత్సరానికి రూ.58వేలు ఐదేళ్లకు 2 లక్షల 70 వేలు మీకు ఇస్తా. 'తల్లికి వందనం' కింద ఇంట్లో చదువుకునే బిడ్డలు ఎంతమంది ఉంటే అంతమందికి రూ.15 వేలు చొప్పున ఇస్తా. నలుగురు బిడ్డలుంటే రూ.60 వేలు ఇస్తా. 'దీపం' పథకం కింద సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం.

**యువతకు ఉద్యోగ భవిష్యత్తు..**

యువతకు ఉద్యోగాలు రావాలంటే బాబు, పవన్ కళ్యాణ్ రావాలి. సంవత్సరానికి 4 లక్షల చొప్పున ఐదు సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తా. ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగ భృతి కింద రూ.3 వేలు ఇస్తా. రైతులకు అన్నదాత కింద రూ.20 వేలు ఇస్తా. ప్రాజెక్టులు పూర్తి చేస్తా. పరిశ్రమలు తీసుకొస్తా. పింఛన్లు రూ.200 నుండి రూ.2000 కు పెంచిన పార్టీ టీడీపీ. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.4 వేలు ఇంటికి తీసుకొచ్చి ఇస్తాం. పాత బకాయిలతో కలిపి జులైలో రూ.7 వేలు ఇస్తా. దివ్యాంగులకు రూ.6 వేలు జులైలో రూ.12 వేలు ఇస్తా. గత రెండు నెలలుగా పింఛన్లు ఇంటి దగ్గర ఇవ్వకుండా ముసలి వాళ్లని బ్యాంకులు చుట్టూ తిప్పి శవరాజకీయాలు చేసిన దుర్మార్గుడు ఈ జగన్.

**మీ భూమి మీ హక్కు..**

మీ భూమి మీది కాదంట. జగన్ భూహక్కు చట్టం కింద మీకిచ్చాడట. మీ భూమి పాస్ పుస్తకం పైన రాజముద్ర ఉండాలి లేదా మీ ముద్ర ఉండాలి తప్ప ఈ సైకో ఫొటో కాదు. మన ఆస్తులు మనం అమ్ముకోవాలి అంటే జగన్ రెడ్డి అనుమతి కావాలంట. మన ఆస్తులకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు తన దగ్గర పెట్టుకుని, మనకు జిరాక్స్ కాపీలు ఇస్తామని చెబుతున్నారు. ఈ జిరాక్స్ కాపీ ఎందుకు పనికొస్తుంది? ముడ్డి, మూతి తుడుచుకోవడానికి తప్ప. మనలను జగన్ రెడ్డి బానిసలు అనుకుంటున్నారు. రానున్న ఎన్నికల్లో ఒక్కొక్కరు ఒక్కొక్క దెబ్బ కొడితే జగన్ రెడ్డి గూబ గుయ్ అనాలి. మనం ఏమీ చేయలేమనే చిన్న చూపుతో మన ఆస్తులకే టెండర్ పెట్టాలని జగన్ రెడ్డి చూస్తున్నాడు. సైకో జగన్ ను వచ్చే ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించి వైసీపీని, జగన్ ను భూస్థాపితం చేస్తామని గుర్తుపెట్టుకోవాలని హెచ్చరిస్తున్నా. నేనొచ్చిన తర్వాత రెండో సంతకం ల్యాండ్ గ్రాబింగ్ యాక్టును తీసేస్తానని హామీ ఇస్తున్నా.

**మైనార్టీల సంక్షేమాభివృద్ధి కోసం..**

అన్న క్యాంటిన్లు, దుల్హాన్, రంజాన్ తోఫా, విదేశీ విద్య, చంద్రన్న భీమా, మీ ఆరోగ్యం కోసం రూ.25 లక్షలతో హెల్త్ ఇన్సూరెన్స్ కూడా తీసుకొస్తాను. మైనార్టీలు ఎక్కువగా ఉండే ప్రాంతం నంద్యాల. కర్నూలులో, హైదరాబాద్‌లో ఉర్దూ యూనివర్సిటీలు కట్టించా. ఉర్దూను రెండో భాషగా చేశా. కడప, విజయవాడలో ఆజ్ హౌస్‌లు కట్టించా. దుల్హాన్ ఇచ్చా. ఇమామ్, మౌజామ్ లకు రూ. 5వేలు ఇచ్చా. వైసీపీ నాయకులు ఎన్నార్సీ గురించి, సీఏ గురించి మాట్లడుతున్నారు. పార్లమెంట్ లో దొంగ ఓట్లు వేసి ఎవరు పాస్ చేశారు. ఢిల్లీలో గలీజు రాజకీయలు చేసి గ్లలీ కొచ్చి ఇతరులపై నిందలు వేస్తారు. మైనార్టీలకు 2014 లో 4 శాతం రిజర్వేషన్లు కాపాడా. మళ్లీ మన ప్రభుత్వం వచ్చిన తర్వాత 4 శాతం రిజర్వేషన్లు కల్పిస్తా. ఆజ్ యాత్రకు వెళ్లే వాళ్లకు లక్ష రూపాయలు సహాయం చేస్తా. ఇమౌములకు మౌజామ్ లకు రూ.10 వేలు ఇస్తా. క్వాజీలకు గుర్తించే బాధ్యత నాది. ముస్లీంల ఓట్లన్నీ టీడీపీ కే వేయాలి. మాదిగలకు కూడా ఎ,బి,సి,డి కేటగిరీ పెట్టి న్యాయం చేస్తా. బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. లక్షా యాభై వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి వాళ్లకు కూడా న్యాయం చేస్తా. నేను అబ్దుల్ కలామ్ ని ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా చేస్తే. జగన్ రెడ్డి అబ్దుల్ సలీం ని వేదించి నలుగురు కుటుంబ సభ్యులను భయపెట్టి చనిపోయేలా చేశాడు. మిస్బాను పొట్టన పెట్టుకున్నారు. ఇలా అనేక మందిని చంపేశారు. అబ్దుల్ కలాంని ప్రెసిడెంట్ చేసిన పార్టీ కావాలా? అబ్దుల్ సలీంను చంపేసిన పార్టీ కావాలా? రేపు ఎన్నికల్లో క్రమశిక్షణగా ఉండి పార్టీ కోసం పనిచేసే టీడీపీ అభ్యర్థి ఫరూఖ్ కి ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నా.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## 62 సార్లు రాజ్యాంగాన్ని మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలే



**నెక్కొండ, మే 11 (పీపుల్స్ మోటివేషన్):-**

భారతదేశంలో నేటి వరకు భారత రాజ్యాంగాన్ని 62 సార్లు వారికి అనుకూలంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు మార్చా యని ,శనివారం వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో మానుకోట భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సీతారాం నాయక్ ఓట్లు వేయాలంటూ గడప గడప కు ప్రచారం లో పాల్గొన్న మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సొంటిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ 17 సార్లు, ఇందిరాగాంధీ 28 సార్లు, రాజీవ్ గాంధీ పది సార్లు ,సోనియా కనుసన లలో నడిచిన ఆనాటి ప్రభుత్వం ఏడు పర్యాయాలు రాజ్యాంగాన్ని సవ రించారని ఇన్నిసార్లు రాజ్యాంగాన్ని సవరించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కొత్తగా మోడీ గెలిస్తే భారతీయ జనతా పార్టీకి 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారు స్తారని గల్లి నుండి ఢిల్లీ వరకు కాంగ్రెస్ శ్రేణులు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని 10 సంవత్సరాల పాలనలో మోడీ ఆదీశాగా ఎన్నడు ఆలోచించ లేదని అడుగులు వేయలేదని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ఆరోపాణలను ప్రజలు ఓటుతో తిప్పి కొడతారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంబాల రాంగోపాల్, శ్రీరంగం శ్రీనివాస్, పులి ప్రసాద్, సందీప్, దామరచర్ల రామారావు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్ నమోదులో తెలంగాణ ముందుండాలి






**నెక్కొండ, మే 11 (పీపుల్స్ మోటివేషన్):-**

పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకుని తెలంగాణ ఓటర్లు దేశంలోనే ముందుండాలని వరంగల్ డిసిఐసి అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, తెలంగాణ స్టేట్ కన్జ్యూమర్స్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ కోరారు. నెక్కొండ రైల్వే స్టేషన్, బస్టాండ్ కూడలి, అంబేద్కర్ సెంటర్లలో శనివారం వినియోగదారుల సంఘాలు స్వచ్ఛంద సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో 100 శాతం ఓటింగ్ నమోదు లక్ష్యంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రయాణికులు చిరు వ్యాపారులు, వివిధ వర్గాల ప్రతినిధులను కలిసి ఓటు వినియోగంతో ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. ఎన్నికలవేళ తమ పార్టీకే ఓటు వేయాలని తమ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీలు ప్రచారం చేసుకోవడం సహజమని, తాము మాత్రం మాకు ఓటేయమంటూ రాలేదని, నచ్చిన ఎవరికైనా ఓటు వేయాలని కోరుతున్నామన్నారు. అభ్యర్థులు ఎవరో నచ్చకుంటే నోటా కైనా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేయాలని సూచించారు. కార్యక్రమంలో వినియోగదారుల మండలి కార్యదర్శి ఈగ సత్యనారాయణ, వినియోగ దారుల ఉపాధ్యక్షులు నాగెల్లి సారంగం, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ బాధ్యుడు బెజ్జంకి ప్రభాకర్, స్వచ్ఛంద సంస్థల ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రాజశేఖర్, నెక్కొండ రైల్వే టికెట్స్ అవేర్నెస్ ఫోరం కన్వీనర్ గోరంట్ల వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటేయండి

**జిల్లా కాలెక్టర్ నారాయణ రెడ్డి పిలుపు**

**వికారాబాద్, మే 11 (పీపుల్స్ మోటివేషన్):**

ఈనెల 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారం ముగిసిన సందర్భంగా వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... నేటి ఆరు గంటలకు ఎన్నికల క్యాంపెయిన్ ముగుస్తుందని లౌడ్ స్పీకర్లు... వాహనాలతో ఏ పార్టీ ప్రచారం నిర్వహించవద్దని సూచించారు. ఐదు నుంచి ఆరుగురు వ్యక్తులు డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించుకోవచ్చని తెలిపారు.

# వేదవతి పూర్తి చేయడమే తెదేపా లక్ష్యం





- **వీరభద్ర గౌడ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించండి**
- **సొంత గ్రామంలో ప్రచారం కొనసాగించిన టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్లార్తి మల్లికార్జున**

**ఆలూరు, మే 11(పీపుల్స్ మోటివేషన్):-**

ఆలూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ ని గెలిపించి, ఆలూరును సస్యశ్యామలం చేసుకుందామని తెలుగుదేశం పార్టీ ఆలూరు నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎల్లార్తి మల్లికార్జున అన్నారు. రెండవ రోజు తన సొంత గ్రామంలో టీడీపీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆలూరు నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎల్లార్తి మల్లికార్జున మాట్లాడుతూ.. ఆలూరు అభివృద్ధి కావాలంటే వేదవతి ప్రాజెక్ట్ పూర్తి కావాల్సిందే అని వేదవతి పూర్తి కావాలంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు ద్వారానే సాధ్యం అవుతుందని తెలిపారు. ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం చేస్తూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ ఎత్తున టిడిపి ర్యాలీ

- **ర్యాలీలో పాల్గొన్న వేలాదిమంది టిడిపి పార్టీ మహిళా కార్యకర్తలు**



**పత్తికొండ, మే 11 (పీపుల్స్ మోటివేషన్):-**

మే13వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ప్రచార ర్యాలీ రోడ్షోలు ఆఖరి రోజు కావడంతో పత్తికొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. శనివారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళలు కార్యకర్తల పాల్గొని పురవీధుల గుండా పెద్ద హెత్తున ర్యాలీ గా బయల్దేరి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరగబోయే ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలుపొందుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల తిరుపాలు. మాదాసి మదారి కురువా రాష్ట్ర అధ్యక్షులు సోమలిగుడు,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్ చంద్రబోస్,మాదాసి మాదారి కురవ నియోజకవర్గ అధ్యక్షులు కేపీ బ్రహ్మయ్య,ఈడిగ శ్రీనివాసులు గౌడ్, గిరిపోగు హరిబాబు,బుడగ జంగాల నాయకులు భాస్కర్,సుంకన్న,కాశీనాథ్, రామాంజనేయులు,కందనాతి.లాలప,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి అభ్యర్థి పి.రామచంద్రయను గెలిపించండి



**పత్తికొండ, మే 11 (పీపుల్స్ మోటివేషన్):-**

ఇండియా కూటమి బలపరుస్తున్న పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తుకు ఐదో నెంబర్, అలాగే కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకు నాలుగో నెంబర్ పై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు గారి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం లో భాగంగా పత్తికొండ పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఎస్సీ కాలనీ చాకలి వీధి నందు విస్తృత ప్రచారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి ఏం కే సుంకన్న శ్రీనివాసులు మాజీ వార్డ్ మెంబర్ గుండు బాషా శాఖ కార్యదర్శి రవి శంకర్ నాగేంద్ర లతోపాటు మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పెబ్బేరుకార్నర్ మీటింగులో పాల్గొన్న తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క





**పెబ్బేరు, మే 11 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మున్సిపల్ టౌన్ సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో ఎన్నికల కార్నర్ మీటింగులో,శనివారం రోజు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొనడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ప్రజలలో అన్ని విధాలుగా ఆదుకుంటుందని, అదేవిధంగా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు మా హయాంలోనే నిర్మించామన్నారు ఆగస్టుకు ముందే రైతుల రుణమాఫీ అదేవిధంగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు డబల్ బెడ్ రూములు పింఛన్లు,ప్రణాళిక బద్ధంగా అమలు చేస్తాము,నాగర్ కర్నూల్ పార్లమెంటు, నుంచికాంగ్రెస్ తరపున ఎంపీ అభ్యర్థిగా మల్లురవిని, 13వ తారీకు రోజున మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుపై వేసి గెలిపించవలసిందిగా ప్రజలను కోరారు. అంతేకాక గతంలో పెబ్బేరు మండల పట్టణప్రజలు మాకు నియోజకవర్గం కావాలని చాలా రోజులు రాస్తా రాకోలు ధర్నాలు చేయడం జరిగింది అదేవిధంగా రాబోయే కాలంలో అసెంబ్లీ నియోజకవర్గం గా చేస్తామని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హామీ ఇచ్చారు.ఈ ర్యాలీలో భారీగా జనం తరలి వచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి, ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కార్పాకుల వెంకట్రాములు యాదవ్, కార్యకర్తలు మండల పట్టణ పార్టీ శ్రేణులు మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆదివారం । మే । 12 । 2024
జనరల్ న్యూస్ 05

# వీరభద్ర గౌడ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం





- **వీరభద్రగౌడ్‌కి ఆత్మీయ స్వాగతం పలికిన హులేబీడు, తుంబళబీడు గ్రామం టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు**

**ఆలూరు, మే 11 (పీపుల్స్ మోటివేషన్):**

ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆలూరు మండలం హులేబీడు, తుంబళబీడు గ్రామాలలో పర్యటించారు. వీరభద్ర గౌడ్ ని గ్రామ ప్రజలు టీడీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామంలోకి ఆహ్వానించి పెద్ద ఎత్తున సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... టిడిపి ప్రభుత్వాన్ని గెలిపించుకుంటే మనకు వేదవతి ప్రాజెక్ట్ సాగునీటికి తాగునీటికి కొరత లేకుండా ఉంటుంది ఇది టిడిపి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని తెలియజేశారు. వేదవతి ప్రాజెక్టు నిర్మించడంతో ఆలూరు సస్యశ్యామలంగా ఉంటుందని తెలియజేశారు. అలాగే నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎటువంటి సమస్య వచ్చినా ఆదుకుంటానని తెలియజేశారు. గ్రామ మండల తాలూకా సాయిలు ఉన్న సమస్యలను తీరుస్తామని తెలియజేశారు. ప్రతి గ్రామ మండల తాలూకా స్థాయిలో నీటి సమస్యను మరియు రోడ్ల సమస్యను నెరవేరుస్తామని చెప్పారు. ఎల్లప్పుడూ ప్రజల కోసమే ఉంటానని ప్రజల కోసమే పని చేస్తానని తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు మరియు టాప్ మోస్ట్ 25 పథకాల గురించి ఈ ప్రచారం లో భాగంగా ప్రజలకు వివరించారు. మహిళలకు మంచి జరగాలన్న టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మరియు యువతకు మంచి జరగాలన్న టిడిపి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ఈ టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని రైతులకు మంచి జరగాలన్న ఈ టిడిపి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని వీరభద్ర గౌడ్ తెలిపారు. 13వ తేదీ ఎమ్మెల్యే అభ్యర్థి అయినటువంటి వీరభద్ర గౌడ్ కి మరియు ఎంపీ అభ్యర్థి అయినటువంటి నాగరాజు కి ఓటు వేసి వేయించి అధిక మెజార్టీతో గెలిపించాలని టిడిపి నాయకులకు మరియు కార్యకర్తలకు మరియు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమాను పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పిఠాపురంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లక్ష మెజారిటీతో గెలవబోతున్నారు







- **పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన నేను పిఠాపురంలో కూటమి తరుపున ప్రచారం చేయడం నా అదృష్టం**
- **కొట్టె మల్లికార్జున డోన్ అసెంబ్లీ బిజెపి యువ నాయకులు**

**పిఠాపురం, మే 11 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల వేడి రసవత్తరంగా సాగుతున్న విషయం తెలిసిందే. ఎన్నికల ప్రచార కార్యక్రమం తుది అంకానికి చేరుకుంది. డోన్ అసెంబ్లీ బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం,ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పిఠాపురంలో జనసేన బిజెపి టిడిపి కూటమి తరుపున పోటీ చేస్తున్న విషయం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్ కోసం, ప్రజల శ్రేయస్సు కోసం టిడిపి బిజెపి జనసేన కూటమి పొత్తు పెట్టుకున్నది. ఒక్క అవకాశం ఇవ్వండి అని అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని రకాల వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసి రాచరిక, నియంతృత్వ పోకడలతో ప్రజా వ్యతిరేక పరిపాలనను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ పరిపాలన పనితీరును ప్రశ్నించే రాజకీయ నాయకులు, యువతపై కేసులు పెట్టి, వ్యక్తిగతంగా కూడా ఇబ్బంది పెడుతున్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా రాష్ట్రాన్ని సంక్షేమం ముసుగులో అప్పుల మయం చేసి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టడం జరిగింది. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ మీద వ్యక్తిగత కక్షతో దిగజారుడు రాజకీయాలకు పూనుకున్నారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్నారు అని రాజకీయ అధికార, అంగ ఆర్థిక బలాన్ని అంతా ఉపయోగించి అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ఓటమి కోసం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, పెద్ది రెడ్డి రామచంద్ర రెడ్డి,మిథున్ రెడ్డి, ముద్రగడ పద్మనాభం, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, వంగా గీత, అంబటి రాంబాబు, ఇతర వైఎస్ఆర్సీపీ నాయకులు కలలు కంటున్నారు. ప్రజలు అందరూ గమనిస్తున్నారు మే 13 న జరుగబోయే ప్రజల ఓటు హక్కు తీర్పుతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి జనసేన టిడిపి కూటమి అధికారంలోకి రాబోతుంది. ప్రజలు స్పష్టంగా తమ తీర్పును ఓటు హక్కుతో వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి సిద్ధంగా ఉన్నారు అని పేర్కొన్నారు. బిజెపి పెద్దలు మరియు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన నేను పిఠాపురంలో పవన్ కళ్యాణ్ తరుపున బిజెపి యువ నాయకులుగా కూటమి తరుపున ప్రచారం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని కొట్టె మల్లికార్జున మీడియాతో పేర్కొన్నారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ లక్ష మెజారిటీతో గెలుస్తున్నారు అని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఎన్నికల ప్రచార కార్యక్రమంకు సహకరించిన స్థానిక బిజెపి జనసేన టిడిపి నాయకులకు, పవన్ కళ్యాణ్ అభిమానులకు, జనసైనికులకు డోన్ అసెంబ్లీ బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున ధన్యవాదాలు తెలిపారు.

# ఎపిక్ కార్డు లేని ఓటర్లు 13 రకాల గుర్తింపు పత్రాలలో ఏదైనా ఒకటి చూపించవచ్చు

- **జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ డాక్టర్ జి సృజన.**

**కర్నూలు, మే 11 (పీపుల్స్ మోటివేషన్):-**

సాధారణ సార్వత్రిక ఎన్నికలు 2024 లో భాగంగా పోలింగ్ రోజు ఎ పిక్ కార్డు లేని ఓటర్లు 13 రకాల గుర్తింపు పత్రాలు 1ఓటరు గుర్తింపు కార్డు 2 ఆధార్ కార్డు, 3 జాబ్ కార్డు, 4 బ్యాంక్ పాస్ పుస్తకం, 5 హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డ్, 6 డ్రైవింగ్ లైసెన్స్, 7 పాన్ కార్డు, 8 కార్మిక శాఖ వారి స్మార్ట్ కార్డు 9 పాస్పోర్ట్, 10 ఫోటో కలిగిన పెన్షన్ డాక్యుమెంట్, 11 సర్వీస్ ఐడి కార్డు, 12 అధికారిక గుర్తింపు కార్డు, 13 యూనిక్ డిసిబిలిటీ ఐడి పై తెలిపిన ఐడీలలో ఏదైనా ఒకటి చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ డాక్టర్ జి సృజన తెలియజేశారు. ఓటర్ సమాచారం స్లిప్పులు మరియు ఈ-ఎపిక్ పోలింగ్ స్టేషన్ లో గుర్తింపు ప్రూఫ్ గా ఉపయోగించకూడదు. పోలింగ్ బూత్ లోనికి సెల్ ఫోన్స్ గాని ఎలక్ట్రానిక్ పరికరాలను కానీ అనుమతించబడవని కలెక్టర్ తెలియజేశారు.



## ఆలూరు అభివృద్ధి వీరభద్ర గౌడ్‌తోనే సాధ్యం



**ఆలూరు, మే 11 (పీపుల్స్ మోటివేషన్):-**

కూటమి అభ్యర్థి వీరభద్ర గౌడ్ సమక్షంలో టీడీపీలో చేరిన చిప్పగిరి మండలం దేగులపాడు వైసీపీ సర్పంచ్ నీలకంఠ వీరభద్ర గౌడ్. విధి విధానాలు నచ్చి ఆలూరు అభివృద్ధి వీరభద్ర గౌడ్ కే సాధ్యం అవుతుందని మరెవరికి అది సాధ్యం కాదని తెలిసి దేగులపాడు సర్పంచు మరియు సుమారు చిప్పగిరి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వైసీపీ కార్య కర్తలు నాయకులు మరియు 100 కుటుంబాలు వీరభద్ర గౌడ్ సమక్షంలో టీడీపీలో చేరడం జరిగింది. వారికి టిడిపి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఈ సూపర్ సిక్స్ పథకాల వల్లన మేలు జరుగుతుందని ఈ టిడిపి ప్రభుత్వాన్ని గెలిపించుకుంటే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఈ టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుంది అని తెలియజేశారు సాగునీరు తాగునీరు వేదవతి ప్రాజెక్టు పూర్తి చేయడం ఈ టిడిపి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని తెలియజేశారు ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆదరించి గెలిపించండి ఆలూరు రూప రేఖల్ని మార్చేస్తామని తెలియజేశారు తాగునీరు సమస్య సాగునీరు సమస్య డ్రైనేజీ సమస్య రోడ్ల సమస్యలను కచ్చితంగా తీరుస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు టిడిపి నాయకులు కార్యకర్తలు ఎంపీటీసీలు సర్పంచులు ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపిని గెలిపించుకొని ఆలూరును సస్యశ్యామలంగా చేసుకుందాం

- **టిడిపి నాయకురాలు వైకుంఠ జ్యోతి**





**ఆలూరు, మే 11 (పీపుల్స్ మోటివేషన్):-**

శనివారం రోజు ఉమ్మడి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ మరియు తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి బస్తిపాడు నాగరాజు కి మద్దతుగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గిరి మల్లేష్ గౌడ్ ఆదేశాలు మేరకు ఆలూరు పట్టణం 128,129 బూత్ నందు ఇంటి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ ని,మరియు ఎంపీ అభ్యర్థి బస్తిపాడు నాగరాజు ని ఓట్ వేసి వేయించి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో డాక్టర్ నెట్టప్ప ముద్దా రంగయ్య జిలాని చేన్నంగి హనుమప్ప డాక్టర్ వెంకన్న మల్లయ్య ఎస్కె బషీర్ అహమ్మద్ జనసేన నాయకులు రంజిత్ చత్రపతి జనసేన నాయకులు టిడిపి నాయకులు బిజెపి నాయకులు ఆలూరి యువ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఎన్నికల వేళ రైల్వేశాఖ కీలక నిర్ణయం

**హైదరాబాద్, మే 11 (పీపుల్స్ మోటివేషన్):**

దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల పోలింగ్ వివిధ దశల్లో జరుగుతున్నాయి. మే 13వ తేదీన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతోపాటు లోకసభ ఎన్నికలు సైతం జరుగనున్నాయి. అలాగే తెలంగాణలో లోక్? సభ ఎన్నికలు సైతం అదే రోజు జరుగనున్నాయి. అయితే తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో వివిధ ప్రాంతాల్లోని ఆంధ్రా సెటిలర్లంతా... ఆంధప్రదేశ్లోని స్వస్థలాలకు వెళ్లి తమ ఓటు హక్కు వినియోగించుకోనేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే హైదరాబాద్ మహానగరంలోని సాఫ్ట్వేర్ ఇంజనీర్లంతా.. వారి సొంత ఊర్లకు వెళ్లిపోయారు. మరికొంత మంది బస్సులు, రైళ్లలో వెళ్లేందుకు రిజర్వేషన్లు చేయించుకున్నారు. దీంతో వెయిటింగ్ లిస్ట్ భారీగా పెరిగింది. అలాంటి వేళ ప్రయాణికుల రద్దీతోపాటు వేసవిని దృష్టిలో పెట్టుకొని.. పలు రైళ్లలో ప్రత్యేక బోగీలను ఏర్పాటు చేసింది. అందుకు సంబంధించిన ప్రకటనను దక్షిణ మధ్య రైల్వే విడుదల చేసింది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ప్రచారం ముగియడంతో 144 సెక్షన్ అమలు

- 13న ఎన్నిక..జూన్ 4న కౌంటింగ్
- నలుగురు కన్నా ఎక్కువ మంది గుమిగూడొద్దు
- ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారానికి నో
- స్థానికేతరులు ఆయా ప్రాంతాలు విడిచి వెళ్లాలి
- పేపర్లలో ప్రకటనల కోసం ముందస్తు అనుమతి
- కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలో 232 పోలింగ్ కేంద్రాలు
- ఈవీఎంలు తరలించే వాహనాలకు జీపీఎస్ అనుసంధానం
- ఇప్పటి వరకు రూ.320 కోట్ల నగదు సీజ్
- పోలింగ్ విధుల్లో లక్ష 90 వేల మంది సిబ్బంది
- 175 కంపెనీల కేంద్ర భద్రతా బలగాలతో నిఘా
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ వెల్లడి

**హైదరాబాద్, మే 11 (పీపుల్స్ మోటివేషన్):**

లోక్ సభ ఎన్నిక నేపథ్యంలో శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగిసింది. ఆ తరవాత తెలంగాణ రాష్ట్రంలో 144 సెక్షన్ అమలవుతోందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ తెలిపారు. నలుగురు కన్నా ఎక్కువ మంది గుమిగూడొద్దని స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్ మీడియాలో ఆరు గంటల నుంచి ప్రచారం చేయొద్దని తేల్చి చెప్పారు. జూన్ 1వ తేది సాయంత్రం 6.30 నిమిషాల వరకు 144 సెక్షన్ ఉంటుందని వివరించారు. మే 13వ తేదీన కొన్ని సంస్థలు సెలవు ఇవ్వడం లేదని తెలుస్తోంది. ఆ రోజు సెలవు ఇవ్వకుంటే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ హాల్, హోటళ్లలో ఇతర జిల్లాలకు చెందిన వ్యక్తులు వెళ్లి పోవాలని వికాస్ రాజ్ సూచించారు. పేపర్లలో ప్రకటనల కోసం ముందస్తు అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. 160 కేంద్ర కంపెనీల బలగాలు రాష్ట్రంలో ఇప్పటికే మోహరించాయని వివరించారు. ఇతర రాష్ట్రాల నుంచి 20 వేల పోలీస్ బలగాలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్‌లో రెండు బ్యాలెట్ యూనిట్లు ఉంటాయని వివరించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలో 232 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వికాస్ రాజ్ స్పష్టం చేశారు. ఈవీఎంలు తరలించే వాహనాలకు జీపీఎస్ ఉంటుందని, వాటిని సీఈఓ ఆఫీస్ ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తుందని సీఈవో వికాస్ రాజ్ తెలిపారు. రూ.320 కోట్ల నగదు ఇప్పటి వరకు సీజ్ చేశామని వివరించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై 8600 కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. లక్ష 90 వేల మంది పోలింగ్ విధుల్లో పాల్గొంటున్నారని వివరించారు. వచ్చే 48 గంటల పాటు వచ్చే ఫిర్యాదులపై 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటామని వివరించారు. బల్క్ మెసేజ్‌లు సాయంత్రం 6 గంటల నుంచి ఆపాలని తేల్చి చెప్పారు. లక్ష 88 వేల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఇప్పటి వరకు పోల్ అయ్యాయని తేల్చి చెప్పారు. 21 వేల 680 మంది ఓటర్లు హోం ఓటింగ్ వేసుకున్నారని వికాస్ రాజ్ తెలిపారు. 328 పోలింగ్ కేంద్రాలను ఏజెన్సీ ఏరియాల్లో ఏర్పాటు చేశామని వెల్లడించారు. మూడు పోలింగ్ కేంద్రంలో అత్యల్ప ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇక పోలింగ్‌కి ఒక్క రోజు మాత్రమే సమయం ఉంది. ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటి వరకు 400 కోట్లకు పైగా విలువగల డబ్బు, మద్యం, వస్తువులను సీజ్ చేసింది. ఎన్నికల నిఘా, భద్రత కోసం రాష్ట్ర పోలీసులతో పాటు, 175 కంపెనీల కేంద్ర భద్రతా బలగాలతో నిఘా పెట్టింది. ఎన్నికల విధుల్లో 2.80 లక్షల మంది ఉద్యోగులు పాల్గొననున్నారు. ఈనెల 13న తెలంగాణలో జరిగే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలో అన్ని ఏర్పాట్లు చేసింది ఎన్నికల కమిషన్. రాష్ట్రంలో మొత్తం 3.32 కోట్ల మంది ఓటర్లు ఉండగా. ఇందులో సగానికి పైగా మహిళా ఓటర్లే ఉన్నారు. 17 పార్లమెంట్ నియోజకవర్గాలకుగాను 13 నియోజక వర్గాల్లో మహిళ ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35 వేల 809 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్లలో ఎండలను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేయాలని సూచించింది ఎన్నికల సంఘం. 9,900 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించిన ఎన్నికల సంఘం, అలాంటి ఏరియాల్లో ప్రత్యేక బలగాలతో నిఘా పెట్టేలా ప్లాన్ చేసింది. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 వరకు పోలింగ్ జరుగనుంది. రాష్ట్రంలో 13 అసెంబ్లీ నియోజకవర్గాలను నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించిన ఎన్నికల సంఘం.. అలాంటి ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ జరగాలని నిర్ణయించింది. రాష్ట్ర పోలీసులతో పాటు ఎన్నికల విధుల్లో భాగంగా కేంద్రం నుండి 175 కంపెనీలు విధుల్లో ఉండనున్నాయి. ఎన్నికల విధుల్లో 2.80 లక్షల మంది ఉద్యోగులు విధులు నిర్వర్తించనున్నారు. ఎన్నికల్లో వ్యయ పరిశీలకులుగా 14 మందిని నియమించారు. జనరల్ పరిశీలకులుగా 17 మందిని నియమించారు. ఇక హోమ్ ఓటింగ్ కోసం 23,247 మంది ఓటర్లు దరఖాస్తు చేసుకోగా. ఇందులో 21,651 మంది ఓటు వేశారు. ఇక ఇవాల్టి వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా లక్ష 80 వేలకు పైగా ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఎన్నికలో టెక్నాలజీని కూడా ఈసారి బాగానే వినియోగిస్తున్నారు. సువిధ, సి విజిల్ యాప్?లతో పాటు 1950 కాల్ సెంటర్ అందుబాటులో ఉంచారు. నేటితో ప్రచారాకిని గడువు ముగుస్తుంది. మిగిలే ఒక్క రోజు చాలా కీలకం కావడంతో అధికారులను ఎన్నికల సంఘం మరింత అప్రమత్తం చేసింది.

# ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి





- చివరి రోజు ఎన్నికల ప్రచారం నిర్వహించిన టి.జి భరత్
- 49వ వార్డులో టి.జి భరత్ భరోసా యాత్ర

**కర్నూలు, మే 11 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ కర్నూలు ప్రజలను కోరారు. 49వ వార్డు పరిధిలోని ఈసీఎం కాంపౌండ్‌లో ఆయన టి.జి భరత్ భరోసా యాత్ర పేరుతో చివరి రోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలిసి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. 45 ఏళ్లుగా కర్నూలు ప్రజలకు సేవ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత పదేళ్లుగా అధికారంలో లేకపోయినా ప్రజాసేవలోనే ఉన్నామని ఆయన చెప్పారు. కర్నూలును అభివృద్ధి చేయాలన్న తపన తనకుందన్నారు. కర్నూల్లోని అన్ని ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని 6 గ్యారెంటీలు తీసుకొచ్చినట్లు ఆయన చెప్పారు. ఐదేళ్లలో ఈ ఆరు గ్యారెంటీలు అమలుచేసి కర్నూలుకు 20 ఏళ్ల అభివృద్ధిని అందిస్తానన్నారు. ప్రజలు తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. వైసీపీ అమలుచేసిన విధానాల వల్ల ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఉద్యోగాలు లేక యువత జీవితాలు ప్రశ్నార్థకమయ్యాయన్నారు. పెరిగిన ధరలతో ప్రజలు జీవనం సాగించలేని పరిస్థితి వచ్చిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చి ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల జీవితాలు బాగుపడతాయన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలోకి పెట్టుబడులు వస్తాయన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా తన పాలన ఉంటుందన్నారు. ప్రజలు ఇప్పుడు ఎదుర్కొంటున్న అన్ని ఇబ్బందులు తాను తీరుస్తానన్నారు. తన పాలన చూసి ప్రజలే మెచ్చుకునేలా చేస్తానని టి.జి భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర, వార్డు ఇంచార్జి విక్రమ్ సింగ్, జనసేన నాయకులు పవర్, బూత్ ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీ.వో పేపర్లు తగలబెట్టారు.




# ఎపిలో కూటమి విజయం ఖాయం

- తిరుపతిలో రోడ్‌షోలో నడ్డా వెల్లడి
- రోడ్‌షోలో పాల్గొన్న లోకేశ్, నాగబాబు
- తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బిజెపి నేత

**తిరుపతి, మే 11 (పీపుల్స్ మోటివేషన్):**

ప్రజల ఉత్సాహం చూస్తుంటే ఏపీలో కూటమి విజయం ఖాయమని అర్థమవుతోందని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుపతిలో రోడ్‌షో నిర్వహించారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నడ్డా మాట్లాడుతూ దేశాభివృద్ధికి మోదీ ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. తిరుపతి ఎంతో గొప్ప పుణ్యక్షేత్రమని.. మోదీ ఈ నగరాన్ని ఐటీ కేంద్రంగానూ తీర్చిదిద్దుతారన్నారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు వచ్చేలా చూస్తామని చెప్పారు. నారా లోకేశ్ మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తిరుపతి సహా రాయలసీమ ప్రాంతంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించామని వివరించారు. రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్ అని విమర్శించారు. వైకాపా పాలనలో ఒక్క ప్రాజెక్టూ పూర్తిచేయలేదన్నారు. జగన్ నిర్వాకంతో కొత్త కంపెనీలు రావడం సంగతి పక్కన పెడితే.. ఉన్న కంపెనీలూ తరలిపోయాయని ఎద్దేవా చేశారు. తిరుపతిలో ఎక్కడ చూసినా భూకబ్జాలు, దందాలు జరుగుతున్నాయన్నారు. భూమన కుటుంబానికి డబ్బులు ఇస్తే తప్ప పనులు జరగడం లేదని ఆరోపించారు. కూటమి అసెంబ్లీ అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, లోక్‌సభ అభ్యర్థి వరప్రసాద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కూటమి అభ్యర్థికి మద్దతుగా రోడ్ షోలో పాల్గొనేందుకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా తిరుపతికి చేరుకున్నారు. తిరుపతిలో నిర్వహించే రోడ్ షోలో పాల్గొనేందుకు జేపీ నడ్డా, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇప్పటికే జ్యోతిరావు పూలే విగ్రహం వద్దకు చేరుకున్నారు. అనంతరం జేపీ నడ్డాతో కలిసి లోకేష్ రోడ్ షో నిర్వహించారు. జనసేన ఉమ్మడి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ప్రచారం కోసం ప్రత్యేక విమానంలో లోకేష్ తిరుపతికి వచ్చారు. ఈ సందర్భంగా లోకేష్‌కు కూటమి నేతలు ఘన స్వాగతం పలికారు. జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి నాలుగు కాళ్ల మండపం వరకు రోడ్ షో జరిగింది. రోడ్డు షో నిర్వహించే ప్రాంతం వద్దకు జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు వచ్చారు.అంతకుముందు ఉదయం తిరుపతి చేరుకున్న జేపీ నడ్డా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... శ్రీవారిని దర్శించుకుని.. స్వామి వారి ఆశీర్వాదం పొందానన్నారు. దేశం, సమాజంలో ప్రజలందరూ సుఖంగా ఉండడంతో పాటు అభివృద్ధి చెందాలని స్వామి వారిని ప్రార్థించానని తెలిపారు. ప్రధాని మోదీ నేతృత్వంలో సమవృద్ధి భారత్, సంక్షేమ భారత్, సురక్షిత భారత్ దిశగా దేశం పయనించాలని వేడుకున్నట్లు జేపీ నడ్డా పేర్కొన్నారు.

# రాష్ట్రం అంతటా 144 సెక్షన్ అమలు

- అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు పక్కాగా ఏర్పాట్లు
- స్థానికేతరులు ఆయా ప్రాంతాలను విడిచి వెళ్లాలి
- ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు
- 13న ఉదయం 7గంట నుంచి సాయంత్రి 6 వరకు పోలింగ్..
- ప్రధాన ఎన్నికల అధికారి మీనా వెల్లడి

**అమరావతి, మే 11 (పీపుల్స్ మోటివేషన్):**

ఏపీలో సార్వత్రిక ఎన్నికలతో పాటు పార్లమెంట్‌కు మే 13న పోలింగ్ జరుగుతున్న క్రమంలో రాష్ట్రం అంతటా 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది. పోలింగ్‌కు సంబంధించి ఎన్నికల కమిషన్ శనివారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 6 గంటలకే ముగిసిందని ప్రధాన ఎన్నికల అధికారి మీనా తెలిపారు. ఏపీలో అన్ని నియోజకవర్గాల్లో రాజకీయ ప్రచారం ముగిసిపోయిందన్నారు. 144 సెక్షన్ ఏపీ వ్యాప్తంగా అమలవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే 6 గంటల తర్వాత స్థానికేతర రాజకీయ నేతలు అంతా ఆయా నియోజకవర్గాల్లో నుంచి వెళ్లిపోవాలని ఆదేశించారు. అయితే పుణ్య క్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలు ఉన్న చోట మినహాయింపు ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీలు ఎలాంటి ప్రలోభాలకు గురి చేయొద్దని హెచ్చరించారు. శనివారం ఏపీ ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా మీడియా సమావేశం నిర్వహించి పలు విషయాలు వెల్లడించారు. మే 13 తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ పోలింగ్ జరుగుతుందని తెలిపారు. 13న 6 పోలింగ్ కేంద్రాల్లో 3 చోట్ల 4 గంటలకు, మూడు చోట్ల 5 గంటలకే పోలింగ్ ముగుస్తుందని తెలిపారు. టీవీ,రేడియో, సోషల్ మీడియా ద్వారా ప్రచారం ముగుస్తుందని చెప్పారు. పత్రికల్లో ప్రకటనల కోసం ప్రీ సర్టిఫికేషన్ తీసుకోవాలని అన్నారు. ఆదివారం సాయంత్రం ఈవీఏంలు తీసుకుని పోలింగ్ సిబ్బంది ఆయా ప్రాంతాలకు వెళ్తారని తెలిపారు. పోలింగ్‌కు 90 నిమిషాల ముందు మాక్ పోల్ నిర్వహిస్తామని వివరించారు. 13 తేదీన సరిగ్గా 7 గంటలకు పోలింగ్ మొదలు అవుతుందని ప్రకటించారు. పోలింగ్ ఏజెంట్‌కు సంబంధించి కొన్ని మార్గదర్శకాలు ఇచ్చామన్నారు.నియోజకవర్గంలో స్థానికుడైన అభ్యర్థి నుంచి ధ్రువపత్రాల తీసుకుంటే ప్రిసైడింగ్ అధికారి ఏజెంట్ గా అనుమతి ఇవ్వొచ్చని వివరించారు. అలాగే పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో రాజకీయ పార్టీలు ఎలాంటి చిహ్నాలు లేకుండా స్లీప్‌లు పంచుకోవచ్చని అన్నారు. అలాగే పోలింగ్ రోజు ప్రజల రవాణాను నిరోధించాలని ఎన్నికల సంఘం ఉద్దేశ్యం కాదన్నారు.ఓటర్లను రాజకీయ పార్టీలు తరలించడం చట్ట వ్యతిరేకమని అన్నారు. అభ్యర్థికి సంబంధించి వాహనాల పరిమితి ఉందన్నారు. మూడు వాహనాల వరకే సదరు అభ్యర్థి వినియోగించుకోవచ్చని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లోకి ప్రిసైడింగ్ అధికారి మినహా ఎవరూ ఫోన్లు తీసుకెవెళ్లేందుకు అనుమతి లేదన్నారు.ఓటర్లు కూడా ఫోన్లు తెచ్చేందుకు అనుమతి లేదన్నారు.అలాగే ఆయుధాలతో ఎవరూ పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించామని స్పష్టం చేశారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఎవరూ గన్ మెన్లతో పోలింగ్ కేంద్రాల్లోకి రావొద్దని విజ్ఞప్తి చేశారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రత కోసం 1,06,145 మంది పోలీసు బలగాలను వినియోగిస్తున్నామని సీఈఓ మీనా తెలిపారు.

# కడపపలో షర్మిలనే గెలిపించండి

- అమెరికా నుంచి విజయమ్మ వీడియో సందేశం

**కడప, మే 11 (పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు ముందు సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆయన తల్లి విజయమ్మ షాక్ ఇచ్చారు. ' వైఎస్ రాజశేఖర్ రెడ్డిని అభిమానించే వారికి, ప్రేమించే వారికి నా హృదయ పూర్వక నమస్కారాలు. కడప ప్రజలకు నా విన్నపం. వైఎస్సార్ బిడ్డ షర్మిలమ్మ ఎంపీగా పోటీ చేస్తోంది. వైఎస్సార్ బిడ్డను గెలిపించి పార్లమెంట్‌కి పంపాలని మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను అంటూ విజయమ్మ వీడియో విడుదల చేశారు. దీంతో కూతురు షర్మిలకు మద్దతు ప్రకటించడం వైఎస్ జగన్‌కు విజయమ్మ బిగ్ షాకిచ్చినట్టు అయ్యింది. అవినాశ్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డిలకు వ్యతిరేకంగా వైయస్ విజయమ్మ వీడియో విడుదల చేయడంపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కన్న తల్లే జగన్‌ను నమ్మడం లేదంటూ సోషల్ మీడియాలో ట్రోల్స్ కనిపిస్తున్నాయి. పోలింగ్ సమయం దగ్గర పడుతున్న వేళ.. ఏపీ సీఎం జగన్ తల్లి వైఎస్ విజయమ్మ కీలక ప్రకటన చేశారు. కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి షర్మిలకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 'కడప ప్రజలకు నా విన్నపం. వైఎస్సార్‌ను అభిమానించే, ప్రేమించే వారికి నా హృదయ పూర్వక నమస్కారాలు. వైఎస్సార్ బిడ్డ షర్మిలమ్మ ఎంపీగా పోటీ చేస్తోంది. కడప జిల్లా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించండి. ఆమెను గెలిపించి పార్లమెంటుకు పంపాలని మిమ్మల్ని ప్రార్థిస్తున్నా' అని విజ్ఞప్తి చేశారు. మరి కొన్ని గంటల్లో పోలింగ్ జరగనుండగా విజయమ్మ ప్రకటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆమె ఈమేరకు వీడియో సందేశం విడుదల చేశారు.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

ఆదివారం । మే । 12 । 2024



# ఎక్కువ ఎంపిలు గెలిపిస్తే కెసిఆర్‌దే రాజ్యం

- పార్లమెంటులో మన గళం వినిపించాలి
- హుజారాబాద్ ప్రచారంలో కెటిఆర్ పిలుపు

**కరీంనగర్, మే 11 (పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ కోసం కొట్లాడేటోళ్లు పార్లమెంటులో ఉండాలని, మన గళం వినిపించాలంటే బిఆర్ఎస్ ఎంపిలు గెలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కరీంనగర్ నుంచి బి. వినోద్‌ను గెలిపిస్తే గట్టిగా కొట్లాడుతాడని అన్నారు. అలాగే బిఆర్ఎస్ ఎంపిలు ఎక్కువమంది గెలిస్తే మళ్లీ కెసిఆర్ రాజ్యం వస్తుందని అన్నారు. ఇప్పుడు పదేండ్ల నిజం కేసీఆర్ పాలన, పదేండ్ల విషం బీజేపీ పాలన.. 150 రోజుల అబద్ధం రేవంత్ రెడ్డి పాలన మధ్య పోటీ జరుగుతోందని కేటీఆర్ అన్నారు. గత పదేండ్లలో బీజేపీ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఐదేండ్లలో బండి సంజయ్ గల్లీలో, ఢిల్లీలో ఎక్కడైనా కనిపించారా అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ కేంద్ర నిధులు తీసుకొచ్చారా అని నిలదీశారు. ప్రజల తరఫున పార్లమెంటులో గళం విప్పిన నాయకుడు వినోద్ కుమార్ అని చెప్పారు. బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా హుజూరాబాద్‌లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. అమిత్‌షా చెప్పులు మోయడం తప్ప సంజయ్ ఒక్కపనైనా చేశారా అని ఎద్దేవా చేశారు. కేంద్ర నిధులు రాబట్టే సత్తా వినోద్‌కు ఉందని తెలిపారు.కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ పై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. మత పిచ్చి ఉన్నోడు..ఎంపీగా అవసరమా? అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పదేళ్ల బీజేపీ పాలనలో ఒక్క అభివృద్ధి కూడా జరగలేదన్నారు. పదేళ్ళలో 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేసిందని మండిపడ్డారు. మే11వ తేదీ శనివారం హుజురాబాద్ లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు.అయోధ్య గుడి కట్టినం ఓటయ్యాలని బీజేపీ నాయకులు అంటున్నారని.. మరి, కేసీఆర్ కూడా యాదాద్రి గుడి, ఆధునిక గుడులు, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని కేటీఆర్ చెప్పారు. హ్యాండ్లూమ్, పవర్ లూం బోర్డులను రద్దు చేశారని విమర్శించారు. రౌశిక్ రెడ్డి కోడిగిత్త లాగా అసెంబ్లీలో రేవంత్ రెడ్డికి చెమటలు పెట్టిస్తున్నాడని.. బండి ఏం పీకాడు.. అమిత్ షా చెప్పులు మోసుడు తప్ప అని దుయ్యబట్టారు. 5ఏళ్లు గాలి తిరుగులు తిరిగినోడు, మతం పేరు మీద మ్యాజిక్ లు చేసేటోళ్లు ఎంపీగా అవసరమా? అని ప్రశ్నించారు. ఎన్నికల్లో10 నుంచి 12 ఎంపీలను గెలిపిస్తే.. 6 నెలల్లో రాష్ట్ర రాజకీయాలను శాసిస్తామని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ పాలన ఎలా ఉంది.. కాంగ్రెస్ పాలన ఎలా ఉందో ప్రజలు గమనించాలన్నారు. ప్రలోభాలకు ప్రజలు లొంగవద్దని కోరారు. ఆరు గ్యారంటీల హామీ నెరవేర్చారా అని ప్రశ్నించారు. రూ.500 బోనస్ ఇస్తామన్న రేవంత్ హామీ ఏమైందని నిలదీశారు. రూ.2 లక్షల రుణమాఫీ అయ్యిందా.. తులం బంగారం వచ్చిందా అని అడిగారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. కేంద్రంలో ఉన్న సవతి తల్లిపై పోరాటం చేయాలని, అలా పోరాడే వ్యక్తులే పార్లమెంటుకు వెళ్లాలని చెప్పారు. పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు ఉంటేనే తెలంగాణకు రక్ష అని వినోద్ కుమార్ అన్నారు. హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేసేందుకు కేంద్రం కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. మోదీతో కలిసి చంద్రబాబు, రేవంత్‌రెడ్డిలు హైదరాబాద్‌పై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. దక్షిణ కాశీ వేములవాడ ఆలయ అభివృద్ధికి మోదీ ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. తెలంగాణ సమస్యంలపై కేంద్రంతో మాట్లాడని ఎంపీ బండి సంజయ్ అవసరమా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో వినోద్ కుమార్,హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిలు కూడా పాల్గొన్నారు.



# ప్రధాని నరేంద్ర మోదీ ముఖంలో భయం

- ఓటమి భయంలో బిజెపి నేతలు
- మీడియా సమావేశంలో మంత్రి పొన్నం

**కరీంనగర్, మే 11 (పీపుల్స్ మోటివేషన్):**



ఎన్నికల వేళ ప్రధాని నరేంద్ర మోదీ ముఖంలో భయం కనిపిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఓటమి భయంలో బిజెపి నేతలు ఉన్నారని అన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నాయకులతో కలిసి కరీంనగర్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. అర్బన్ టెర్రరిజంపై ప్రధాని వ్యాఖ్యలు సరికాదన్నారు. విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ పార్టీ పని చేస్తోందన్నారు. దేశంలో కాంగ్రెస్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని చెప్పారు. ప్రధాని మాటలు విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఆరోపించారు. గత 10 ఏళ్లుగా కరీంనగర్‌కు కేంద్ర ప్రభుత్వం గాడిద గుడ్డు ఇచ్చిందని ఎద్దేవా చేశారు. 'ప్రసాద్' పథకం కింద వేములవాడ ఆలయానికి నిధులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇక్కడ ఒక్క విద్యాసంస్థనూ ఏర్పాటు చేయలేదని పొన్నం ప్రభాకర్ విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ గ్రాఫ్ పడిపోయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రధాని మోదీ పదేండ్ల పాలనలో దేశంలో శాంతి లేదని విమర్శించారు. దేశ సంపదను కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు ఎందుకు పంపిణీ చేస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో అన్ని మతాలు, వర్గాలకు స్వేచ్ఛ ఉంటుందన్నారు. ప్రధాని మోదీ మాటలు చాలా అభ్యంతరకరంగా ఉన్నాయన్నారు. అందుకే ఆయన మొహంలో భయం కనిపిస్తున్నదని విమర్శించారు. అద్వానీ కట్టిన మెట్లపై వచ్చి పీఠం ఎక్కారని చెప్పారు. పీవీ గురించి మాట్లాడే అర్హత మోదీకి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని పనులు జరగాలంటే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండాలన్నారు. ఎన్నికల్లో గెలుపు కోసం బీజేపీ నాయకులు ఏదైనా చేస్తారని విమర్శించారు. ఎన్నికల కోడ్ ముగియగానే హామీలు అమలు చేస్తామన్నారు. రుణమాఫీ, పెన్షన్ల పెంపు, రేషన్ కార్డులు జారీ చేస్తామని వెల్లడించారు.

## ప్రజల సమస్యలకు ఎప్పుడూ పోరాడుతా

**కరీంనగర్, మే 11 (పీపుల్స్ మోటివేషన్):**

ప్రజలు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పోరాడామని ఎంపీ బండి సంజయ్ అన్నారు. ప్రజల సమస్యలపై తానెప్పుడూ పోరాటానికి ముందున్నాని, ఇకముందు కూడా ఉంటానని అన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు వస్తే అండగా నిలబడ్డామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ అభివృద్ధి చెందాలంటే భాజపాను గెలిపించాలని కోరారు. నరేంద్ర మోదీ మరోసారి ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. దేశం ప్రమాదకర పరిస్థితుల్లో చిక్కుకోకుండా ప్రజలు చూడాలన్నారు. ప్రజల ఓటు రామబాణంగా మారి దిల్లీకి వెళ్లాలన్నారు. సర్జికల్ స్ట్రైక్స్‌ను ఎలా నమ్మాలని రేవంత్ ప్రశ్నిస్తున్నారని.. ఆయన్ను సరిహద్దు వద్దకు తీసుకెళ్తే జవాన్లే చెబుతారని వ్యాఖ్యానించారు. సైనికుల త్యాగాలను అభాసుపాలు చేస్తున్నారని బండి సంజయ్ విమర్శించారు. 20 శాతం ఓట్ల కోసం 80 శాతం హిందువులను అవమానిస్తున్న కేసీఆర్‌ను ఓడించి హిందువులు సత్తా చాటాలని కోరారు. కొడుకేమో జై శ్రీరామ్ అనొద్దని అంటాడు. తండ్రేమో ముస్లింలు అంతా ఒక్కటి కావాలని అంటున్నాడు. కరీంనగర్ అభివృద్ధిపై నేను మాట్లాడుతుంటే.. కేసీఆర్ మత విద్వేషాలు రెచ్చగొడుతున్నాడు. అసెంబ్లీ ఎన్నికల్లో నన్ను ఓడించేందుకు ముస్లిం మత పెద్దలతో కేసీఆర్ కుమ్మక్కయ్యాడని మండిపడ్డారు. హిందువుల గురించి హేళన చేస్తున్న కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలి. హిందూ సమాజం సంఘటితం కావాలని అన్నారు. తెలంగాణకు కేంద్రం ఒక్క పైసా ఇవ్వలేదంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను సంజయ్ ఖండించారు. తెలంగాణకు రూ.10 లక్షల కోట్లదాకా నిధులిచ్చిన ఘనత మోదీ ప్రభుత్వానిదని అన్నారు.

# కాంగ్రెస్ మూల్యం చెల్లించుకోబోతోంది

- మీడియా సమావేశంలో కెసిఆర్ వెల్లడి

**హైదరాబాద్, మే 11 (పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించబోతోందని, ఆ పార్టీపై ప్రజల ఆగ్రహంతో ఉన్నారని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పాలనలో విఫలం అయ్యారని, చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ రాష్ట్రం ఎలా ముందుకు వెళ్లాలో ఆలోచించడం లేదన్నారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పాలనపై మండిపడ్డారు. రాష్ట్రాభివృద్ధిపై కాంగ్రెస్ తక్కువ దృష్టి పెట్టిందని,అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా ఏయే రంగాల్లో ఏం చేయబోతున్నారో చెప్పలేదు. అమూల్య సమయాన్ని చిల్లర రాజకీయాల కోసం వెచ్చిస్తున్నారు. అసెంబ్లీలో శ్వేత పత్రాలు విడుదల చేసి, ప్రతిపక్షంపై విమర్శలు చేశారు. రాష్ట్ర పురోగతి గురించి అసలు మాట్లాడలేదు. ఆ వైఫల్యమే కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించబోతోంది. ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. అది ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా కనిపిస్తుంది. రాజకీయ అనుభవం తోనే ఇది చెబుతున్నా. అధికారంలో ఉన్న పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ వస్తే, సరూర్‌నగర్ స్టేడియంలో అభాసుపాలయ్యారు. మూడు పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించిన జరిగిన సభకు కనీసం మూడు వేల మంది కూడా రాలేదు. సీఎం సభల్లోనూ ఖాళీ కుర్చీలు దర్శన మిచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఉన్న చొరవ ఇప్పుడు కనించలేదు. రాష్ట్రం దివాలా తీసిందనే వ్యాఖ్యలు ఏ ముఖ్యమంత్రి చేయడు. అది రాష్ట్రానికి దీర్ఘకాలికంగా ప్రయోజనాలు దెబ్బతీస్తుందని భారాస అధినేత కేసీఆర్ ధ్వజమెత్తారు. అందుకే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు కాటేయబోతున్నారని కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీని కాటేయడం ఖాయం.. అందులో ఎలాంటి అనుమానం లేదు.. ప్రజలు కూడా తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో కేసీఆర్ మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 17 రోజుల బస్సు యాత్ర చేపట్టాను. ఆ తర్వాత జనం నుంచి వచ్చిన స్పందనలు, మధ్యాహ్నం సమయంలో జనం ఇచ్చిన సమాచారం ద్వారా తెలుస్తున్నది ఏందంటే ఈ ఎన్నికల్లో రెండు జాతీయ పార్టీలను మించి ఎక్కువ స్థానాల్లో బీఆర్ఎస్ అద్భుతంగా గెలవబోతుంది. ఇందులో సందేహం లేదు. ఈ రెండు ప్రభుత్వాల ఆచరణ, అవలంబించిన తప్పుడు విధానాలు ప్రజల్లోకి వెళ్లాయి. వాటిని మేం చెప్పగలిగాం. దాని ఫలితమే బీఆర్ఎస్ అద్భుతమైన విజయం సాధించబోతుంది అని కేసీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన అర్భక ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వం చాలా తప్పులు చేసింది. ఎప్పుడు కానీ ఇంతకుముందు ఉన్న ప్రభుత్వం మారి వేరే ప్రభుత్వం కొలువు దీరినప్పుడు గత ప్రభుత్వం ఏ విధానాలో అవలంబించిందో అంతర్గ సమీక్షలు చేసి మెరుగైన పనితనం చూపించాలి. ఇది సహజంగా కనిపించేదే. భిన్నంగా అసహజమైన పద్ధతుల్లో ఒక పాలసీ లేకుండా, రైతులు, ఇండస్ట్రీ, పవర్, ఇరిగేషన్ సెక్టార్‌ను పక్కన పెట్టి అమూల్యమైన సమయాన్ని చిల్లర రాజకీయాల కోసం వేస్ట్ చేశారు. శాసనసభలో కూడా చిలిపి ప్రయత్నాలు చేశారని అన్నారు. ప్రజలు చాలా ఆగ్రహంతో ఉన్నారు. ఆ ఆగ్రహంతో పార్టీని ముంచేయడం ఖాయం అని కేసీఆర్ అన్నారు. స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి మీద కోపంతో తమ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ, ఫీజు రియింబర్స్‌మెంట్ ఆపలేదు కదా..? ఆ రెండు పథకాలకు అదనపు నిధులు కేటాయించి ముందుకు తీసుకెళ్లామని కేసీఆర్ తెలిపారు. ఈ రెండు పథకాల వల్ల ఎంతో మందికి లబ్ధి చేకూరిందని కేసీఆర్ స్పష్టం చేశారు. పెట్టుబడులు ఆశించే దృష్ట్యా రాష్ట్రం బాగుందని చెప్పాలి. నేను సీఎం అయ్యాక తెలంగాణ ధనిక రాష్ట్రం అని చెప్పి నిరూపించాను. ధనిక రాష్ట్రమని చెబుతూ ఆ దిశగా పయనిస్తూ అద్భుత విజయం సాధించాను. శాసనసభలో శ్వేతపత్రాలతో తప్పుడు అంకెలు, లెక్కలతో కాలయాపన చేసి భంగపడ్డారు. ఈ ప్రభుత్వం ఏర్పడక ముందు అనేక వ్యవస్థలు చాలా చక్కగా పని చేశాయని కేసీఆర్ పేర్కొన్నారు.నేను సీఎం అయ్యాక హెల్త్ డిపార్ట్‌మెంట్ రివ్యూ చేశాం. ఆరోగ్య శ్రీ వివరాలు చెప్పారు. ఇది రాజవేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ప్రారంభించింది. ప్రజలకు ఉపయోగం ఉందని చెప్పారు. దీన్ని ఇంప్రూవ్ చేయాలంటే ఎంత మనీ అవసరమో తీసుకుని పేరును కూడా మార్చొద్దు అని చెప్పాను. విద్యాశాఖ రివ్యూలో కూడా రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ఫీజు రియింబర్స్‌మెంట్ గురించి చెప్పారు. మంచి కార్యక్రమం కానీ అవకతవకలు ఉన్నాయన్నారు. వాటిని సరిద్దిద్దాలని చెప్పాను. పథకాన్ని నిలపొద్దు.. అడిషనల్ మనీ తీసుకోవాలని చెప్పాను. ఏ ప్రభుత్వం పెట్టిన కార్యక్రమం కార్యక్రమమే. తెలంగాణ వ్యతిరేకి అయినప్పటికీ కూడా ఆ మహనీయుడు చచ్చి స్వర్గంలో ఉన్నప్పటికీ మంచి పథకం పెట్టిండు అని చెప్పి ఆరోగ్య శ్రీ కార్యక్రమాన్ని అమలు చేశాం. ఈ పథకంలో మరిన్ని రోగాలను యాడ్ చేశాం. మంచి పద్ధతుల్లో కొనసాగిస్తాం అని చెప్పాం. కానీ కాంగ్రెస్ లాగా చెరిపేస్తామని చెప్పలేదు. అది కంటిన్యూ చేశాం. ఫీజు రియింబర్స్‌మెంట్ చేశాం. కానీ ఈ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేయకుండా దెబ్బతీసుకుంది. బేషజాలకు పోయి వాళ్ల కాళ్లు వాళ్లే విరగొట్టుకున్నారు అని కేసీఆర్ పేర్కొన్నారు.

# రాజ్యాంగాన్ని మార్చడమే బిజెపి లక్ష్యం

- రిజర్వేషన్లు తొలగించడమే కర్తవ్యం
- బిజెపి వస్తే మళ్లీ నిరంకుశ విధానాలు
- హిందూ-ముస్లింలు కొట్టాడుంటే ఆనందించే పార్టీ
- పటాన్చెరు ప్రచారంలో సిఎం రేవంత్ విమర్శలు
- నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు

**హైదరాబాద్, మే 11 (పీపుల్స్ మోటివేషన్):**



దేశం సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలనే లక్ష్యంతో భాజపా ఈ ఎన్నికల్లో ముందుకెళ్తోందని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారన్నారు. రిజర్వేషన్ల రద్దు ప్రాతిపదికన ఎన్నికలు జరుగుతున్నాయని ధ్వజమెత్తారు. పటాన్‌చెరులో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. లక్ష మెజారిటీతో మధును గెలిపించాలని కోరారు. బిజెపికి పిచ్చిపట్టిందని,హిందూ ముస్లింలు పొడుకుని రక్తం పారిస్తే తద్వారా ఆ పార్టీ సీట్లను గెలుచుకోచూస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మెదక్ ప్రాంతంలో మౌళిక వసతులు సరిగా లేవని, ఈ ప్రాంతానికి గోదావరి నీళ్లు రావాలన్నా, మెట్రో రైలు రావాలన్నా, మాదిగల వర్గీకరణ జరగాలన్న, ముదిరాజ్ కులస్తులను బిసి-డి గ్రూప్ నుంచి బిసి-ఏ గ్రూపులోకి మారాలన్న కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించాలన్నారు. మతాలు, కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టాలని భాజపా యత్నిస్తోందని రేవంత్ ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలుంటేనే పెట్టుబడులు వస్తాయని, యువతకు ఉపాధి లభిస్తుందని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పని చేస్తోందన్నారు. భారాస హయాంలో పటాన్‌చెరు ప్రాంతంలో అభివృద్ధి జరగలేదన్నారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ ఫ్రంట్‌కు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వలేదని రేవంత్‌రెడ్డి ఆరోపించారు.బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను మార్చేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. పటాన్ చెరు ఒక మినీ ఇండియా అని అన్నారు. అన్ని కులాలు,మతాలకు అతీతంగా దేశానికే ఉత్పత్తిని అందిస్తోంది పారిశ్రామిక వాడ. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో మిషన్ భగీరథ నీళ్లు కూడా రాలేదన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రామిరెడ్డి వేలాద మంది రైతులను మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లో నిండా ముంచిన దుర్మార్గుడని మండిపడ్డారు. ఎమ్మెల్సీగా ఉంటూనే కేసీఆర్ మళ్లీ ఎంపీగా కొట్లాడటం విడ్డూరమన్నారు. వందల కోట్ల రూపాయలు కేసీఆర్‌కు, హరీశ్ కు ఇచ్చి పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. బీజేపీ తెలంగాణకు ఇచ్చేందేమీ లేదన్నారు. బయ్యారం ఉక్కు కర్మాగారం, వరంగల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ..ఇవేవీ తెలంగాణకు ఇవ్వలేదన్నారు. గాడిద గుడ్డు ఇచ్చిన బీజేపీకి ఎందుకు ఓటెయ్యాలని ప్రశ్నించారు. బీజేపీ హిందూ,ముస్లీం ఓట్లను చీల్చి రక్తంలో ఓట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయన్నారు. మెదక్ అభివృద్ధి జరగాలంటే పెట్టుబడులు రావాలన్నారు. నీలం మధును మెదక్ నుంచి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. బడుగు బలహీన వర్గాల గొంతుకును పార్లమెంట్ కు పంపించాలని పిలుపు నిచ్చారు.

## ఎన్నికల్లో కాంగ్రెస్‌నే ఆశీర్వదించండి

- వీడియో సందేశంలో సిఎం రేవంత్ వినతి

**హైదరాబాద్, మే 11 (పీపుల్స్ మోటివేషన్):**

సార్వత్రిక సమరానికి మరి కొన్ని గంటలే మిగిలి ఉన్న వేళ.. సీఎం రేవంత్ రెడ్డి ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటానికి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని, ఇండియా కూటమిని గెలిపించాలని ప్రజలకు విన్నవించారు. 'ఇవి ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి జరుగుతున్న ఎన్నికలు. అంబేద్కర్ గొప్ప రాజ్యాంగాన్ని రాశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు రిజర్వేషన్ల వల్లే పురోగమన దిశలో పయనించారు. రాజ్యాంగం మార్చాలని బీజేపీ కుట్ర చేస్తోంది. రిజర్వేషన్ల రహిత దేశంగా మార్చాలని ఆ పార్టీ ప్రయత్నిస్తోంది. ప్రపంచ దేశాలతో పోటీ పడాల్సిన భారత్ బీజేపీ కుట్రలకు బలి అవుతోంది. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ని ఆశీర్వదించండి' అని రేవంత్ కోరారు.

## ఈటెలకు వీరశైవ లింగాయత్‌ల మద్దతు

**హైదరాబాద్, మే 11 (పీపుల్స్ మోటివేషన్):**

మల్కాజిగిరి నియోజకవర్గంలో వీరశైవలింగాయత్‌లు తమ మద్దతును బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు ప్రకటించారు. ఈ మేరకు వీరశైవలింగాయత్ సమాజం అధ్యక్షుడు ఆలూరే ఈశ్వర ప్రసాద్ మల్కాజిగిరిలోని తన నివాసంలో వీరశైవలింగాయత్‌లతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుభవజ్ఞులు, ప్రజల మనిషి, సమస్యల పరిష్కారంలో అనుభవం కలిగిన ఈటల రాజేందర్‌కు తమ సమాజం పూర్తి మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో సుమారుగా మూడు వేల కుటుంబాలు ఉంటాయని, ఈ మూడువేల కుటుంబాలు సైతం బీజేపీకి పూర్తి మద్దతుగా తెలుపుతామని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ముచ్చటగా మూడోసారి ప్రధానిగా కాబోతున్నారని, కేంద్రంలో బీజేపీ ప్రధానిగా మోదీ సర్కార్ ఉంటేనే దేశపురోభివృద్ధిని సాధిస్తుందని అన్నారు. కార్యక్రమంలో పలువురు లింగాయత్‌లు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# బాహుబలి.. యానిమేటెడ్ సిరీస్

● ప్రత్యేక వీడియో సందేశం ఇచ్చిన రాజమౌళి




భారత సినిమా స్థాయిని పెంచిన 'బాహుబలి' తాజాగా యానిమేటెడ్ సిరీస్‌గా ఓటీటీ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. మే 17 నుంచి డిస్నీహాట్‌స్టార్ వేదికగా ఇది ప్రసారం కానుంది. ఈ సందర్భంగా రాజమౌళిఇన్‌స్టా వేదికగా ఓ ప్రత్యేక వీడియో విడుదల చేసి అభిమానులకు సందేశమిచ్చారు.'బాహుబలి సిరీస్‌ను ఇంకా కొనసాగించండి అని ఎన్నోమంది అభిమానులు అడిగారు. వారందరి కోసం 'బాహుబలి: క్రౌన్ ఆఫ్ బ్లడ్'ని రూపొందించడం చాలా సంతోషంగా ఉంది. ది లెజెండ్ ఆఫ్ హనుమాన్‌కు పనిచేసిన గ్రాఫిక్ ఇండియాతో కలిసి దీన్ని రూపొందించాం. 9 ఎపిసోడ్‌లతో ఈ సిరీస్ మీ ముందుకు వస్తోంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి. మీ అందరికీ ఇది నచ్చుతుందని ఆశిస్తున్నా' అని చెప్పారు. ఈ సిరీస్ తెలుగుతో పాటు మరో ఆరు భాషల్లో అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఇక ఇటీవల మీడియా సమావేశంలో రాజమౌళి ఈ సిరీస్ గురించి మాట్లాడుతూ.. 'బాహుబలిని థియేటర్‌లో దాదాపు 10 కోట్ల మంది మాత్రమే చూశారు. మిగతా వాళ్లు టెలివిజన్, ఓటీటీలో చూసి ఉంటారు. ప్రతిఒక్కరూ సినిమాను ఏదో ఒక మాధ్యమం ద్వారా చూస్తారు. అందరూ రెగ్యులర్ సినిమాలు మాత్రమే చూడరు. కేవలం యానిమేషన్ మూవీలను మాత్రమే ఆస్వాదించే వాళ్లూ ఉంటారు. ఆ ఆలోచనతోనే బాహుబలి యానిమేటెడ్ సిరీస్‌ను తీసుకొస్తున్నాం' అని అన్నారు. ప్రస్తుతం రాజమౌళి.. మహేశ్ బాబు ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు. దీనికి 'మహారాజ్' అనే టైటిల్‌ను అనుకుంటున్నట్లు టాక్. వెండితెరపై సరికొత్త లుక్‌లో మహేశ్ కనిపించనున్నారు. ఆ పాత్ర కోసం ఆయన సన్నద్ధమవుతున్నారు. మహేశ్‌కు సంబంధించి మొత్తం ఎనిమిది లుక్స్‌ను జక్కన్న టీమ్ రెడీ చేసినట్లు టాక్.

# పూజ సరికొత్త ప్రయాణానికి సిద్ధం


దక్షిణాదితోపాటు.. ఇటు బాలీవుడ్‌లోనూ ఇప్పటికే తానెంటో నిరూపించుకుంది కథానాయిక పూజా హెగ్డే. గతేడాది 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' చిత్రంతోనే సరిపెట్టుకున్న ఈ భామ.. ఇప్పుడు ఆ లోటును తీర్చడానికి వరుస సినిమాలతో తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది. ఆమె, అహాన్ శెట్టి జంటగా నటిస్తున్న చిత్రం 'సంకీ'. అద్నాన్ షేక్, యాసిర్ ఝూ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణను వచ్చే నెలలో ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. 'ఈ సినిమాతో పూజా హెగ్డే సరికొత్త ప్రయాణం ఆరంభం కానుంది. జూన్‌లో ఈ సినిమా షూటింగ్‌ను మొదలుపెట్టనున్నారు. ఇందులో భాగంగా ఈ సినిమాకు కీలకమైన యాక్షన్ సన్నివేశాలని చిత్రీకరించనున్నారు. దీని కోసం ముంబయిలో భారీ బ్జడెట్‌తో సెట్‌ను సిద్ధం చేసింది చిత్రబృందం. ఇందులో అహాన్, పూజ మధ్య కెమిస్ట్రీ సినిమాకే ప్రధాన ఆకర్షణగా ఉండబోతుంద'ని సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రేమకథా నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 14న విడుదల కానుంది.



# అంతా ఓటేయడానికి వెళ్లారా

ఎవరు గెలిస్తే నాకేంటి అంటున్న నాగ్ అశ్విన్

ప్రభాస్ హీరోగా దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న భారీ బ్జడెట్ చిత్రం 'కల్కి 2898 ఏడీ'. ఈ సినిమా నిర్మాత స్వప్నదత్ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ సరదా పోస్ట్‌లు పెడుతుంటారు. తాజాగా 'కరెంట్ ఎఫైర్స్ ఆఫ్ వైజయంతి' అంటూ నాగ్ అశ్విన్‌కు తనకు మధ్య జరిగిన సరదా సంభాషణను ఇన్‌స్టాలో రాసుకొచ్చారు. 'కల్కి' సీజీ వర్క్ చేస్తున్న వారంతా ఓటువేయడానికి హైదరాబాద్ నుంచి వాళ్ల ఊర్లకు వెళ్లారు ఇప్పుడెలా' అని నాగ్ అశ్విన్ అనగా.. 'ఎవరు గెలుస్తారేంటి' అని స్వప్న అడిగారు. దానికి ఆయన సరదాగా బదులిస్తూ..'ఎవరు గెలిస్తే నాకెందుకండీ.. నా సీజీ షాట్స్ ఎప్పుడు వస్తాయో అని నేను ఎదురుచూస్తున్నా' అన్నారు. దీంతో 'కల్కి' గ్రాఫిక్స్ వర్క్ ఇంకా పెండింగ్‌లో ఉన్నట్లు అర్థమవుతోంది. మరోవైపు ఈ చిత్రాన్ని జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈలోగా వర్క్ అంతా పూర్తి చేయాలని మూవీ యూనిట్ ప్రయత్నిస్తుంది. భారీ బడ్జెట్‌తో సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో ఇది తెరకెక్కుతోంది. ఇందులో పలు భాషలకు చెందిన అగ్ర నటీనటులు భాగం కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్‌కు జోడిగా దీపికా పదుకొణె నటిస్తుండగా.. దిశా పటానీ, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. దీని కాన్సెప్ట్ గురించి దర్శకుడు ఒక సందర్భంలో మాట్లాడుతూ..'మహాభారతంతో మొదలై.. క్రీస్తుశకం 2898లో పూర్తయ్యే కథ ఇది. మొత్తం ఆరు వేల ఏళ్ల వ్యవధిలో ఈ కథ విస్తరించి ఉంటుంది. గతం, భవిష్యత్తుతో ముడిపడిన కథ కాబట్టి అందుకు తగ్గట్టుగా ఆయా ప్రపంచాల్ని సృష్టించడానికి ప్రయత్నించాం' అన్నారు.



# నెట్‌ఫ్లిక్స్‌తో.. రామ్ వెబ్ సిరీస్

కథానాయకుడు రామ్ త్వరలో 'డబుల్ ఇస్మార్ట్'తో ప్రేక్షకుల్ని పలకరించనున్నారు. ఈ సినిమా ప్రస్తుతం ముగింపు దశ చిత్రీకరణలో ఉంది. కానీ, దీని తర్వాత ఆయన చేయనున్న చిత్రమేదన్నది ఇంకా స్పష్టత ఇవ్వలేదు. అయితే ఇప్పుడాయన తదుపరి ప్రాజెక్ట్ గురించి ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్.. రామ్‌తో ఓ వెబ్‌సిరీస్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం దీనికి సంబంధించిన చర్చలు చివరి దశలో ఉన్నాయని తెలిసింది. ఈ పనులన్నీ ఓ కొలిక్కి వచ్చాక దీన్ని అధికారికంగా ప్రకటించనున్నారు. ఇది వచ్చే ఏడాది సెట్స్‌పైకి వెళ్లనున్నట్లు ప్రచారం వినిపిస్తోంది. ఈలోపు రామ్ తన తదుపరి కొత్త సినిమాని పట్టాలెక్కించనున్నారు. ఈ కొత్త కబురుని ఈనెల 15న తన పుట్టినరోజు సందర్భంగా వినిపించనున్నట్లు తెలిసింది.



Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com